# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



శుక్రవారం 14, ఏప్రిల్ 2023 | 16 పేజీలు





16లో...

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు రాకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్



### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 34

సహర్

ఉ॥ 04 : 34



- మైనింగ్ శాఖ కన్నుసన్నల్లోనే అక్రమ వ్యాపారం?
- భద్రాద్రిలో అక్రమ ఇసుక లారీలను పట్టుకున్నది ఏ శాఖ అధికారులు?
- నిద్రావస్థలో రవాణా శాఖ కేసుల నమోదుపై మీనమేషాలు
- మైనింగ్ అధికారులకు 10రోజుల సమయం కావాలట ..?

# బరితెగించిన.. ఇసుక మాఫియా

2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు .. ఆరు కాయలు కొనసాగుతుంది. అనేక శాఖల అధికారులకు కాసుల పంట పండిస్తున్నది. ముఖ్యంగా భద్రాచలం మీదుగా ప్రతి రోజు రాత్రింబవళ్ళు తేడా లేకుండా వందలాది ఇసుక లారీలు ప్రయాణిస్తున్నాయి. ఇందులో కొన్ని టీఎస్‌డీఎంసీ శాఖ నుండి అనుమతి పొందిన పత్రాలతో ప్రయాణిస్తుండగా మరికొన్ని నకిలీ పత్రాలతోను, ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండాను, అధికారులకు తెలిసే యథేచ్ఛగా ప్రయాణిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో అక్రమార్కులు ఊహించని సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. భద్రాచలం సరిహద్దులో ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన 5 లారీలను భద్రాచలం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద అధికారులు పట్టుకుని అనుమతి



మాఫియాకు అధికారుల అండదండలు

# ఛిద్రమైన.. బతుకులు

16లో...



కారేపల్లి, ప్రభాతవార్త

ఏదో కుటుంబపోషణ కోసం జీవన విధానం కొనసాగిస్తూ ఉన్నదాంట్లో కుటుంబాన్ని వెళ్లదీసుకుంటూ పిల్లలను చదివించుకునే క్రమంలో సిలిండర్‌పేలిన సంఘటన బాధిత కుటుంబాల జీవితాలను ఛిద్రం చేసాయి. కుటుంబాన్ని పోషించే యజమాని లేకపోవడంతో బాధిత కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. మూడు కుటుంబాల పరిస్థితికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చీమలపాడు ఘటనలో మృతి చెందిన రమేష్ కుటుంబ పరిస్థితి గమనిస్తే కంటనీరు తెప్పిస్తుంది. నివసించటానికి ఇల్లులేకపోతే అప్పుతెచ్చి ఇంటి నిర్మాణం పూర్తి చేసాడు, భార్య అనారోగ్యానికి గురైతే రూ. 3లక్షలు అప్పు చేసి మూడు దఫాలుగా శస్త్రచికిత్సలు చేయించారు. నేడు ఆమె మంచానికే పరిమితం

- ప్రశ్నార్థకంగా మారిన కుటుంబాల పోషణ
- ఈ ఘటనకు బాధ్యులెవరు..?
- పరిహారంతో పరిసమాప్తమా..



వివరాలు మెయిన్‌లో...

## అధికార అరాచకాలకు తగిన పరిణామాలు తప్పవు

- మాజీ ఎంపి రేణుకాచౌదరి

## ఆర్టీజన్ల మహా ధర్నాతో దద్దరిల్లిన కేటీపీఎస్



2లో...










# బరితెగించిన ఇసుక మాఫియా

**(మొదటి పేజీ తరువాయి..)**

పత్రాలను పరిశీలించగా ఆంధ్ర నుండి వస్తున్నట్లుగా నిర్ధారించారు. తెలంగాణ ప్రాంతంలో ప్రయాణించడానికి అవసరమైన టీఎస్ఎండీఎంసీ శాఖ వారిచే జారీ చేయబడిన అనుమతి పత్రాలు లేకపోవడంతో లారీలను స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టినట్లు సమాచారం. దీనిపై టీఎస్ఎండీఎంసీ, మైనింగ్, పోలీసు, రెవెన్యూ అధికారులు వివరణను ప్రభాతవార్త సేకరించే ప్రయత్నం చేయగా ఎటువంటి పొంతన లేని సమాధానాలు లభించడంపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

**-మాఫియాకు అధికారుల అండదండలు**

జిల్లా, స్థానిక అధికారుల అండదండలతో ఇసుక క్వారీలను నిర్వహించే నిర్వాహకులు, ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసే నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా యద్ధేచ్ఛగా అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తూ అధికారులను ముడుపులతో ప్రసన్నం చేసుకుంటున్నారు. అడ్డు వచ్చే యువకులను, ప్రజాసంఘాల నాయకులను, కులసంఘాల నాయకులను సైతం సామధాన దండోపాయాలు ఉపయోగించి లోబరుచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మాట వినని వారిపై భౌతిక దాడులకు సైతం తెగబడుతున్నారు. ఇంత జరుగుతున్నా .. అక్రమార్కులపై జిల్లా అధికారులు నోరు మెదపడం కానీ, కేసులు నమోదు చేసిన దాఖలాలు లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. ముఖ్యంగా టీఎస్ఎండీఎంసీ శాఖ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో కొంతమంది వ్యక్తులను నియమించుకుని వారి ద్వారా జిల్లా సరిహద్దుల్లోను, ఇసుక రీచ్‌ల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఇసుక రవాణా అనుమతి పత్రాలను జారీ చేస్తుంది. ఈ ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో వచ్చిన వ్యక్తులు తమ ఇష్టానుసారంగా మైనింగ్ శాఖ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి ఇసుక రీచ్ నిర్వాహకులతో చేతులు కలిపి అక్రమ ఇసుక రవాణాకు తెర లేపుతున్నారు.



అదేవిధంగా స్థానిక అనేక శాఖలకు చెందిన అధికారులు ఇసుక రీచ్ నిర్వాహకులకు అనుకూలంగా పనిచేస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో భద్రాచలం కేంద్రంగా అనేక చోట్ల మట్టి, ఇసుక డంప్ యార్డ్‌లను ఏర్పాటు చేసి అక్రమంగా నిల్వలు చేస్తూ గృహ నిర్మాణ దారుల నుండి అధిక ధరలు వసూలు చేస్తున్న ట్రాక్టర్, యజమానులను తహసిల్దార్ హెచ్చరిస్తూ లిఖిత పూర్వక పత్రాలు రాపించుకున్నా సంఘటన మరువకముందే ఎటపాక మండలం గుండాల ఇసుక ర్యాంపు నుండి అధిక బరువుతో తెలంగాణ అనుమతి పత్రాలు లేకుండా యద్ధేచ్ఛగా ప్రయాణిస్తున్న లారీలపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. కానీ బుధవారం రాత్రి అకస్మాత్తుగా లారీని అడ్డగించి పోలీసు స్టేషన్‌కు తరలించిన శాఖ అధికారులు ఎవ్వరన్నది గోప్యంగా ఉంచడం వెనుక అధికారుల ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

**-నిద్రావ్యవస్థలో రవాణా శాఖ**

ప్రతి రోజు రాత్రింపగళ్ళు తేడా లేకుండా ఛత్తీస్‌ఘఢ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం రవాణా శాఖ కార్యాలయం మీదుగా వందలాది లారీలు అధిక బరువుతో తరలి వెళ్తున్నా కార్యాలయం లోని శాఖ అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. బుధవారం భద్రాచలం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పట్టుకున్న లారీలను పరిశీలిస్తే వాటి ఉండాల్సిన



పర్మిట్‌కు మించి రెట్టింపు బరువుతో ప్రయాణిస్తున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రోడ్లను సుందరంగా నిర్మిస్తుంటే అధిక లోడ్‌తో నేరుగా గోదావరి గర్భంలో భారీ యంత్రాలతో నీటితో తడిసిన ఇసుకను లారీలలో పైభాగం వరకు నింపి రోడ్లు మొత్తం బురదమయం చేసుకుంటూ రవాణా శాఖ కార్యాలయం మీదుగా ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్నా ఎటువంటి కేసులు నమోదు చేసిన దాఖలాలు కనిపించడం లేదని, దీని వెనుక అధికారుల యొక్క రహస్య ఒప్పందాలే కారణమా అని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. పోలీసు శాఖ ఆధీనంలో ఉన్న 16 చక్రాలు కలిగిన 5 లారీలను పరిశీలిస్తే అవి హైదరాబాద్‌కు చెందినవి గాను వాటి పర్మిట్‌కు 35 నుండి 40 టన్నుల వరకు ఉండగా 60 నుండి 70 టన్నులు పైబడి లోడ్‌తో ప్రయాణిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇంత జరుగుతున్నా రవాణా శాఖ అధికారులు వాటిపై కేసులు నమోదు చేసినట్లు ఎటువంటి సమాచారం లేదు.

**-పట్టుకున్న లారీలపై కేసు నమోదుకు మైనింగ్ అధికారులకు 10 సమయం కావాలట ..?**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అనేక ఇసుక రీచ్‌లలో గుత్తేదారులు నేరుగా లారీలలో గోదావరి గర్భంలోకి పోనించి భారీ యంత్రాలతో నింపి అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము 5 గంటల వరకు యద్ధేచ్ఛగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఆధారాలతో సహా మైనింగ్ శాఖ అధికారుల దృష్టికి ప్రభాతవార్త తీసుకుని వెళ్తే .. అట్టి ఇసుక రీచ్‌లను పరిశీలించిన మైనింగ్ అధికారులు నామమాత్రపు హెచ్చరికలతో సరిపెట్టిన దాఖలాలు అనేకం. తాజాగా భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పట్టుకున్న లారీలపై కొత్తగూడెం జిల్లా మైనింగ్ ఏడీను వివరణ కోరగా తన దృష్టికి ఇంతవరకు రాలేదని, నా దృష్టికి వచ్చిన 10 రోజుల తరువాత విచారించి కేసు నమోదు చేస్తానని తెలియజేశారు. అక్రమంగా ఆంధ్రా నుండి ఎటువంటి తెలంగాణ టీఎస్ఎండీఎంసీ శాఖ అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయని వాటిని స్థానిక పోలీసులు ఆధీనంలోకి తీసుకుని ఉంచారని తెలిసి కూడా గురువారం సాయంత్రం వరకు కూడా టీఎస్ఎండీఎంసీ అధికారులు కానీ, మైనింగ్ అధికారులు కానీ, రవాణా శాఖ అధికారులు కానీ వాటిపై కేసులు నమోదు చేసిన దాఖలాలు కనపడలేదు. ఇదే విషయంపై టీఎస్ఎండీఎంసీ అధికారులను ప్రభాతవార్త వివరణ కోరగా భద్రాచలం చెక్‌పోస్టు వద్ద మా శాఖకు సంబంధించిన సిబ్బంది లారీలను పట్టుకుని స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పామని తెలియజేశారు. కానీ నిబంధనల ప్రకారం టీఎస్ఎండీఎంసీ అధికారులు వారి ఏర్పాటు చేసుకున్న చెక్‌పోస్టు వద్ద తప్ప మార్గమధ్యంలో వాహనాలు అడ్డగించే అధికారం ఉన్నదా అన్న విషయంపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే రెవెన్యూ, పోలీసు,అటవీ శాఖలు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసే అధికారం ఉండగా మార్గమధ్యంలో ఫారె స్టు చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నామని టీఎస్ఎండీఎంసీ అధికా రులు తెలియజేయడం వెనుక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

# ఛిద్రమైన బతుకులు

**(మొదటి పేజీ తరువాయి..)**

అయింది. వారి కూతురు, కుమారుడు ఉన్నారు. కూతురు డిగ్రీ చేస్తుండా కుమారుడు ఇల్లందులో ఇంటర్ చదువుతున్నాడు. కుటుంబానికి అండగా పెద్దనాన్న మల్సూరు మాట్లాడుతూ కుటుంబాన్ని ఎవరు ఆదుకుంటారని కన్నీరు పర్యంతం అయ్యాడు. కాగా రేలకాయలపల్లికి చెందిన దర్పసోతు లక్ష్మణ్ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. భార్య సరోజతో పాటు నలుగురు ఆడపిల్లలు ఉన్నారు నివసించటానికి ఇల్లు సైతం లేకపోవడంతో అద్దె ఇంట్లో ఉంటూ తన ఉన్న ఇంటి స్థానంలో నూతన గృహ నిర్మాణ ప్రయత్నాలు ప్రారంభించారు నలుగురు ఆడపిల్లల్లో స్వాతి, బిందులకు వివాహం కాగా, రాజేశ్వరీ, కాసీలో ఐటిటి చదువుతుండగా మరో అమ్మాయి దుర్గలో హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ చదువుతోంది, నాలుగు ఎకరాలు సాగుచేస్తూ కుటుంబారాన్ని మోస్తున్న లక్ష్మణ్ మృతి చెందడంతో కుటుంబసభ్యులు రోదిస్తున్న తీరు హృదయవిదారకంగా ఉంది. ఇకపోతే చీమలపాడుకు చెందిన మంగ్యా తనకున్న ఎకరాన్ని అమ్ముకుని ఇంటి నిర్మాణం చేపట్టాడు మంగ్యాకు భార్య లలిత, కుమారులు ఉమేష్, గణేష్‌లు ఉన్నారు. ప్రస్తుతం రోజువారి కూలీ పనులు చేస్తూ మంగ్యా కుటుంబపోషణ చేసు _న్నాడు, అర్థ_ంతరంగా మృత్యువాత పడటంతో లక్ష్మణ్ కుటుంబం దిక్కుతోచని స్థి_తిలో ఉంది. ఈ ఘటనను పరిశీలిస్తే దీనికి బాధ్యులెవరో అనే సమస్య ఉత్పన్నం కాకతప్పదు పరిహారం అందజేసి చేతులు దులుపుకుంటే కుటుంబాలు ఎలా మనుగడ సాగిస్తాయనేది అర్ధం కాని విషయంగా మారింది. దీనికి పూర్తిగా అధికార పార్టీ బాధ్యత వహించాల్సి ఉంటుందని కుటుంబాలను విస్మరిస్తే వారి బ్రతుకుకు చిద్రంగా మారతాయనేది స్పష్టం అవుతుంది. ప్రభుత్వ ఆర్థిక సాయం పైనే కుటుంబాల మనుగడ ఆధారపడి ఉంది.

# బీఎస్పీ ఆధ్వర్యంలో మంత్రి పువ్వాడ క్యాంప్ ఆఫీస్ ముట్టడి

**స్తంభాద్రి, ప్రభాతవార్త**



కారేపల్లి మండల చీమలపాడు గ్రామంలో టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం మంత్రి పువ్వాడ క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లెపొంగు విజయకుమార్ మేకతోటి పుల్లయ్య, పీసీ వీరస్వామి, బుర్ర ఉపేందర్ సాహూ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీజన్ల మహాధర్నాతో దద్దరిల్లిన కేటీపీఎస్

**పాల్వంచ కేటీపీఎస్, ఏప్రిల్ 13 – ప్రభాతవార్త:**

ఆర్టీజన్ల మహాధర్నాతో కేటీపీఎస్ ప్రాంగణం అంతా దద్దరిల్లిపోయింది. గురువారం నాడు టీవీఈయూ/హెచ్-82 ఆధ్వర్యంలో స్థానిక కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో రాష్ట్రంలో ఉన్నటువంటి 23 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈఈబి రూల్స్, కన్వర్షన్, ఆర్టీజన్లకు 50 శాతం పీఆర్‌సీతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహించిన మహాధర్నాతో కేటీపీఎస్ ప్రాంతం దద్దరిల్లింది. ఆర్టీజన్ల నినాదాలతో ప్రాంగణం అంతా హోరెత్తింది. హెచ్ -82 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ... యాజమాన్యం తక్షణమే స్పందించి ఆర్టీజన్ల ప్రధాన సమస్య ఏపీఎస్ఈబీ రూల్స్,కన్వర్షన్, 50 శాతం పీఆర్‌సీ, ఇతర సమస్యలపై చర్చించి పరిష్కరించుకుంటే 25వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల మంది ఆర్టీజన్లు నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. తామేమీ గొంతెమ్మ కోర్కెలు కోరట్లేదని, తమవి న్యాయబద్ధమైన, రాజ్యాంగ బద్ధమైన కోర్కెలని, ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ ఉంటాయని, ఎందుకు మా ఆర్టీజన్ల మీద బ్రిటీష్ స్టాండింగ్ ఆర్డర్స్‌ను రుద్దుతున్నారని ప్రశ్నించారు. తాము ప్రభుత్వానికి ఏ మాత్రం వ్యతిరేకం కాదని గౌరవ సీఎం కేసీఆర్ విద్యుత్ సంస్థలోని కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయమని యాజమాన్యానికి చెప్పినా యాజమాన్యం మాత్రం మామీద ఈ బ్రిటీష్ రూల్స్ రుద్దుతూ వెట్టిచాకిరి చేయిస్తుందని, ఇది ఏ మాత్రం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ప్రపంచానికి వెలుగును పంచి చీకటి జీవితాలు గడుపుతున్న ఆర్టీజన్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి 23 వేల మంది ఆర్టీజన్‌ల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హెచ్ 82 జెన్కో రాష్ట్ర కార్యదర్శి ఆవుల కృష్ణారెడ్డి, ఉండేటి జయరాజు, జలీల్, బాలకృష్ణ, బాల్‌రెడ్డి, శ్రీకాంత్, రాము, పురుషోత్తం, సునీల్, హనుమంతరావు, మసూద్, కేసరి రవీందర్, లకావత్ శంకర్, సాంబ, అనీల్, నవీన్, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, దస్రు, సత్యం, శ్రీను, సమి, కోటేశ్వరరావు, రాపోలు శ్రీను, రాంబాయి, లక్ష్మీ, ఆదిలక్ష్మీ, మంగమ్మ, నర్సమ్మ, బంగారమ్మ, జానీపాషా తదితరులు పాల్గొన్నారు. ఈ మహాధర్నాకు కాంగ్రెస్ నుంచి ఎడవల్లి కృష్ణ, బీఎస్పీ నుంచి యెర్రా కామేష్, సీపీఐ నుంచి పూర్ణచందర్‌రావు, బీజేపీ నుంచి బైరెడ్డి ప్రభాకర్‌రెడినెడ, ఊకంటి గోపాలరావు, యెర్రంశెట్టి ముత్తనతయ్య, చింతా నాగరాజులు మద్దతు తెలిపారు.



# ఇల్లెందు ఆస్పత్రిలో 120 ఆపరేషన్లు పూర్తి

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రి వైద్య విధాన పరిషత్‌లోకి వెళ్లాక వైద్యులు నిబద్ధతతో పనిచేస్తున్నారు. గురువారం నాటికి వివిధ రకాలకు చెందిన 120 ఆపరేషన్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, జిల్లా డీసీహెచ్‌వో రవిబాబుల చొరవతో వైద్యశాల అభివృద్ధి చెందిందని ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ శిరీష్‌కుమార్, ఆర్ఎంవో డాక్టర్ హర్షవర్ధన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డీసీహెచ్‌వో, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను మర్యాదపూర్వకంగా కలిసి



వైద్యశాల అభివృద్ధికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం ప్రత్యేక దృష్టితో సౌకర్యాలు కల్పించడంతో తాము వివిధ రకాలకు చెందిన 120 సర్జరీలు తక్కువ కాలంలో చేయగలిగామని వివరించారు. ఎమ్మెల్యే వైద్యుల సేవల్ని అభినందించారు. 24 గంటల పాటు వైద్యులు



అందిస్తున్న సేవల్ని కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యుల్ని అభినందించారు. సూపరింటెంట్ డాక్టర్ శిరీష్‌కుమార్, ఆర్ఎంవో హర్షవర్ధన్, సివిల్ సర్జన్ రామచంద్రనాయక్, బోస్, హెడ్ నర్స్ జగదాంబ, మరియు రాజేష్ తదితర సిబ్బందిని అభినందించారు.

## రంజాన్ పండుగ లోపే షాదీఖానాకు భూమిస్తాం



ఇల్లెందు, ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ పండుగ లోపు ఇల్లెందు పట్టణంలో షాదీఖానా కోసం మూడు కుంటల భూమి పత్రాలను అందజేస్తామని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక ఆమ్ బజార్‌లోని మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ముస్లిం సోదరులకు విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంతోష సమయంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరుపున షాదీఖానాకు భూమి కేటాయిస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జరిగిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు, తహసిల్దార్ కృష్ణవేణి, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో సరఫరా చేసే మజ్జిగ ప్యాకెట్లపై వివరణ

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వివిధ గనులలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేసవికాలంలో జాగ్రత్తలలో భాగంగా ఈనెల ఒకటి నుంచి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. ఇందులో భాగంగా మజ్జిగ ప్యాకెట్ల నాణ్యతపై అందుతున్న ఫిర్యాదులను



దృష్టిలో ఉంచుకొని మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేసే టెండర్ దారునితో సమీక్ష నిర్వహించామన్నారు. మజ్జిగ ప్యాకెట్ల నాణ్యతపై అందుతున్న ఫిర్యాదులు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గురువారం నుంచి నాణ్యత గల మజ్జి ప్యాకెట్లు సరఫరా చేయడం జరిగిందని, ఇకపై సరఫరా చేసే మజ్జిగ ప్యాకెట్లను తగు నాణ్యతతో అన్ని నాణ్యతా ప్రమాణాలు పాటించి సరఫరా చేయడానికి వారు అంగీకరించారని తెలిపారు. లేని ఎడల టెండర్ దారుడిపై తగిన చర్యలు కూడా తీసుకుంటామని జీఎం స్పష్టం చేశారు.

## వేధింపుల కేసు నమోదు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: భార్యను వేధిస్తున్న భర్తపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదు కాబడింది. పోలీస్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఆసుపాక గ్రామానికి చెందిన భూక్యా కనకారావుకి అనంతారం గ్రామానికి చెందిన మమతతో 10 సంవత్సరాల క్రితం వివాహమైంది. కాగా కనకారావుకు జూదానికి, మద్యానికి బానిసై తనను తరచూ శారీరకంగా, మానసికంగా వేధిస్తుండటంతో తట్టుకోలేక పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ రాజేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెనుబల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన పెనుబల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్ వద్ద గురువారం ఉదయం బైక్‌పై వెళుతున్న అన్నపురెడ్డి నాగరాజు అనే వ్యక్తిని లారీ ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు కల్లూరు మండలం, లోకవరం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




గుండాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ఈ నెల 16, 17, 18న తిరుపతిలో జరగనున్న 7వ జాతీయ మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు ఏరియా అధ్యక్షులు ఎనగంటి రమేశ్, ఏరియా కార్యదర్శి యాసారపు వెంకన్నలు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జాతీయ మహాసభను విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్‌లను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1978 గౌహతిలో జరిగిన ఆవిర్భావ మహాసభలో విప్లవ కార్మిక సంఘంగా ఐఎఫ్‌టియు ఏర్పడిందని నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం, ప్రైవేటీకరనకు వ్యతిరేకంగా ఐఎఫ్‌టియు ఉద్యమిస్తూనే ఉందన్నారు. కేంద్రంలోని బిజెపీ ప్రభుత్వం నరేంద్రమోదీ సారధ్యంలో సంపన్న వర్గాలకే అండగా ఉంటూ మధ్యతరగతి, నిరుపేద ప్రజల, కార్మికులను దెబ్బతీసేవిధంగా పనిచేస్తుందని ఆరోపించారు. బిజెపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసిందని 4 లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం ప్రైవేట్‌పరం చేయడాన్ని ప్రజలు, మేధావులు, వ్యతిరేకించాలని ఆదిశగా పోరాటాలకు ప్రతిఒక్కరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగేశ్, బాల్యా, కిరణ్, పూనెం కవిత, ప్రమీల, పాపమ్మ, లక్ష్మీ, ఉషారాణి, శైలజ, భారతి, రజిత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త: పెద్దలు పెళ్ళికి ఒప్పుకోరన్న భయంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన సరిహద్దుల వెంకన్నబాబు(17) అనే యువకుడు ఓ మైనర్ బాలికను ప్రేమించాడు. కాగా బాలిక కుటుంబ సభ్యులు వివాహానికి ఒప్పుకోరు అనే అనుమానంతో మనస్థాపానికి గురై మండల పరిధిలోని నారంవారిగూడెంలోని వారి బంధువుల ఇంటివద్ద ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌కు గురైన మల్టీ పర్పస్ వర్కర్



ఇల్లెందు, ప్రభాతవార్త : టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు పంచాయతీ సమీపంలోని రైతు వేదికలో ముకాల్‌బోడు పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ విద్యుత్తు స్తంభం ఎక్కి విద్యుత్తు షాక్‌కు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం స్వచ్ఛ భారత్ మిషన్ గురించి మండల అధికారులు, మల్టీపర్పస్ వర్కర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ముత్యాలంపాడు రైతువేదికలో విద్యుత్తు సరఫరా లేకపోవడంతో గుక్కాలబోడు పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ భూక్య వెంకటేష్ విద్యుత్తు సరఫరా కోసం విద్యుత్తు స్తంభం ఎక్కాడు. ఈ క్రమంలో విద్యుత్తు స్తంభంపై ఆ సమయంలో విద్యుత్తు సరఫరా కావడంతో వెంకటేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన శరీర భాగం ఎక్కువగా కాలింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సాగర్ కాలువలో పడి చెరుకు కూలీ గల్లంతు

నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



రాజేశ్వరపురం గ్రామం వద్ద గల సాగర్ కాలువలో గురువారం చెరుకు కూలీ దోర్లి ఏసు (45) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడి గల్లంతైనాడు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పుల్లెలచెరువు గ్రామంకు చెందిన దోర్లి ఏసు చెరుకు నరికే కూలీ పనులకు గాను రాజేశ్వరపురం గ్రామం వచ్చాడని గ్రామస్తులు చెప్పారు. కాగా, గురువారం చెరుకు కూలీ దోర్లి ఏసు, భార్యతో కల్సి సాగర్ కాలువలో బట్టలు ఉతికేందుకు రాగా ఏసు ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడి గల్లంతైనాడని వారు చెప్పారు. భర్త ఏసు సాగర్ కాలువలో పడి గల్లంతవ్వడంతో భార్య కాలువ వద్ద రోదిస్తు గ్రామస్తులకు కన్పించింది.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

మధిరటౌన్, ప్రభాతవార్త : మధిర రైల్వే జీఆర్‌పి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధిర తొండల



గోపవరం స్టేషన్ల మధ్య గురువారం తెలియని వ్యక్తి(45) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనకు సంబంధించి మధిర రైల్వే జీఆర్‌పి స్టేషన్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం సాయంత్రం సుమారు 5 గంటలకు తొడ్లగోపవరం మధిర రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలపై ఎగువకు వెళ్తున్న 12687 రైలు బండి క్రింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు అందిన సమాచారం మేరకు సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి పంచనామా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రమాద స్థలంలో మృతునికి సంబంధించి ఎటువంటి సమాచారం ఆచూకి లభించలేదు అని తెలిపారు. మృతుని వద్ద ఈనెల 12న రాజమండ్రీ నుండి తెనాలి వరకు 13న ఈ విజయవాడ నుండి తెనాలి వరకు రైల్వే ప్రయాణపు టికెట్‌లను అతని జేబులో గుర్తించడం జరిగిందని తెలిపారు. శవాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించడం జరిగిందని, మృతునికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు ఎవరైనా ఉంటే : 9963641484, 9440700041 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని హెచ్‌సి కోరారు. ఈ కేసును ఖమ్మం జీఆర్‌పీ ఎస్ఐ పీ.భాస్కర్‌రావు నమోదు చేయగా, మధిర రైల్వే జీఆర్‌పీ అవుట్ పోస్ట్ హెచ్‌సీ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని అన్నం సేవా ఫౌండేషన్ ఫౌండర్‌అన్నం శ్రీనివాసురావు, సిబ్బంది సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినట్లు తెలిపారు.




## మహిళా సమ్మాన్ సర్టిఫికేట్‌పై అవగాహన

**-పోస్టాఫీసు ద్వారా మహిళలకు ప్రత్యేక పథకం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తపాలా శాఖ ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం మహిళా సమ్మాన్ సర్టిఫికేట్ పథకాన్ని తపాలా శాఖ నూతనంగా ప్రవేశపెట్టిందని ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం సబ్ పోస్టు మాస్టర్ జానకిరాముడు తెలిపారు. భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇంచార్జ్ ఏఎస్పీ బీ.సుచెందర్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు కార్యాలయంలో సిబ్బందికి మహిళా సమ్మాన్ సర్టిఫికేట్‌పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ పోస్టుమాస్టర్ జానకీరాముడు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా మహిళలకు ఎంతో ఉపయోగపడేలా మహిళా సమ్మాన్ సర్టిఫికేట్ పథకం ప్రవేశపెట్టిందని ఈ పథకంలో కనిష్టంగా రూ.1000 నుండి గరిష్టంగా రూ.2లక్షలు డిపాజిట్ చేయవచ్చునని, ఫిక్స్‌డ్ చేసిన డబ్బులకు రూ.7.5 శాతం వడ్డీ చెల్లించడం జరుగుతుందని, చక్రవడ్డీ కూడా లభిస్తుందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల తరువాత ఫిక్స్‌డ్ చేసిన డబ్బులకు వడ్డీతో కలిపి ఇవ్వడం జరుగుతుందని, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి మహిళా ఈ పథకంలో చేరవచ్చునని ఆయన ప్రతి సిబ్బందికి అవగాహన కల్పించారు. మండలంలో ఉన్న అన్ని బ్రాంచ్ పోస్టాఫీసులలో మహిళలకు ఈ పథకం గురించి వివరించి పథకంలో చేర్పించాలని సిబ్బందికి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వరుసల్ గోపాల్, పలువురు బీపీఎంలు, ఏబీఎంలు పాల్గొన్నారు.

## కాపుల వెంకటేశ్వర్లుకు ఘననివాళి

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



సీపీయం నాయకులు కామ్రేడ్ కాపుల వెంకటేశ్వర్లు 8వ వర్ధంతి సందర్భంగా సీపీయం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు యెర్రంశెట్టి వెంకటరామారావు అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించి కాపుల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే కాపుల వెంకటేశ్వర్లు ఇచ్చే ఘననివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, పీ.సంతోష్‌కుమార్, నాదెళ్ళ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు యు.జ్యోతి, డీ.సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, జీ.లక్ష్మీకాంతం, కోరాడ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాస్, కాపుల వెంకటేశ్వర్లు సతీమణి లక్ష్మి, కుమారుడు దుర్గారావు, మడెం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గూడు చెదిరిన బాధితుడికి వితరణ

*చర్ల ప్రభాతవార్త:*

ఇటీవల వచ్చిన గాలి దుమారానికి గొమ్ముగూడెం గ్రామానికి చెందిన తిరునగరి పుల్లయ్య(72)కు చెందిన పూరి గుడిసె నేలమట్టం అయ్యింది. దీంతో విషయం తెలుసుకున్న మీమున్నాం కమిటీ సభ్యులు దాతల సహకారంతో ఆర్థిక సాయం అందించేందుకు సోషల్ మీడియా వేదికగా ఆయన దయనీయ పరిస్థితిని వెల్లడించారు. దాతల సహకారంతో వచ్చిన రూ.10,500 నగదును గురువారం మీమున్నాం కమిటీ కార్యాలయంలో సీనియర్ పాత్రికేయులు జవ్వాది మురళీకృష్ణ చేతులమీదుగా బాధితుడికి అందజేసారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, మీమున్నాం కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద వయస్సులో ఇటువంటి కష్టం రావడం చాలా బాధకరం అని దాతలు స్పందించి గూడు నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని వితరణగా అందించి సహకరించ గలరని కోరారు. కమిటీ సభ్యులు తాండవ రాయుడు, దొడ్డి సూరిబాబు, దొడ్డి తాతారావు, శివరాజు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘననివాళి

**-రాజ్యాంగ మూలాలను కాపాడుకోవడం అంబేద్కర్ వారసుల కర్తవ్యం**

**-సీపీయం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భారత లౌకిక, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, దానిని కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత అని, అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా భద్రాచలం సీపీయం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం - ప్రజాస్వామ్యం - ఎదురవుతున్న సవాళ్ళు అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సమావేశానికి సీపీయం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు సమన్వయ కర్తగా వ్యవహరించగా ఇండియా లాయర్స్ అసోసియేషన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్, భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట దేవదానం ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశంలో బిజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చిన



తరువాత భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడం ప్రతి ఒక్క పౌరుడిపై ఉన్నదని వారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నదని, లౌకిక, ప్రజాస్వామ్యం, ఆర్థిక స్వాలంబన, సామాజిక న్యాయం, ఫెడరలిజం వంటి రాజ్యాంగ మౌళిక స్వరూపాలకు పెనుముప్పు పొంచి ఉన్నదని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకుపోవడం అంటే తిరోగమన విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడమేనని అన్నారు. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్, సామ్రాజ్యవాద పరిస్థితులు రాజ్యమేలుతున్నాయని, సామాజిక న్యాయం అందని ద్రాక్షలా మారిందన్నారు. బిజేపీ మాతృ సంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్ అండదండలతో పాలన సాగుతుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం ఆధారంగా పాలన కొనసాగించాలని బిజేపీ ఆజ్ఞ చేస్తున్నదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి పురోగామి శక్తులు, అభ్యుదయ సంస్థలు ఒక తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం ప్రజలందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అరికెల్ల తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సరెళ్ల నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచాల రాజారాం, ఎమ్మెస్పీ పార్టీ నాయకులు అలవాల రాజా, గిరిజన సామాజిక సంఘాల నాయకులు పూనెం వీరభద్రం, పూనెం కృష్ణ, జిల్లా నాయకులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, జీ.ఎస్.శంకర్‌రావు, పట్టణ పౌరు సమితి నాయకులు తాళ్ళపూడి రాము, పల్లింటి దేశప్ప, ముర్ల రమేష్, దాసరి శేఖర్, ముద్దా పిచ్చయ్య, అల్లాడి పాల్‌రాజ్, కోరాడ శ్రీనివాస్, అంబోజి రత్నం, కుంజా శ్రీనివాస్, మనాఫ్, సలీం, ఎం.రేణుకా, ఎం.నాగరాజు, లక్ష్మన్న, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, యు.జ్యోతి, డీ.సీతాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు లీలావతి, ప్రేమ్‌కుమార్, ప్రతాప్, రాజేశ్వరరావు, బీబీజీ తిలక్, కొమ్మగిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని అమలు చేయాలి

**-ఇమ్మ్యూనైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి**

**- డీఎం అండ్ హెచ్‌ఓ డా.శిరీష**

*భద్రాచలం ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మారుమూల ప్రాంతాలకు జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని అమలు చేసి, ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిఎం అండ్ హెచ్ఓ శిరీష అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశం మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సంఎటర్‌లలోని వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల జాతీయ వ్యాప్తంగా టీబీని 40% అధిగమించి జిల్లాకు వెండి పతకం వచ్చినందున



కార్యక్రమాలు ఎస్ఓ ప్రశాంత్ కుమార్ సంబంధిత సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. అందరి సహకారంతో టీబీని 40% అధిగమించి జిల్లాకు వెండి పథకం రావడానికి కృషి చేసిన అధికారికి, సిబ్బంది అందరిని అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చి బంగారు పథకాన్ని సాధించడానికి అందరూ సమిష్టి కృషితో పని చేయాలని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అందించే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్‌లను సకాలంలో అందించి, రక్తహీనతను నిర్మూలించాలని అన్నారు. కోవిడ్‌కి సంబంధించి ఎవరైనా దగ్గు, జలుబు, తీవ్రమైన జ్వరం ఉంటే పరీక్షలు నిర్వహించి మందుల ఇచ్చి వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వాలని అన్నారు. అనంతరం ఇమ్ము నైజేషన్ గురించి చేయవలసిన సిబ్బందికి శాలువాలతో సత్కరించి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, విలేజ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రోగ్రాం అధికారులు, బాలాజీ, చైతన్య, మాణిక్‌రెడ్డి, పర్షియా నాయక్, జిల్లా సర్వే లైన్ అధికారి ఇమ్మానియేల్, డిప్యూటి డిఈఎంఓ ఫైజుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటెడ్ విజయ్‌కుమార్, వైద్యాధికారులు, అడిషనల్ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటి డిఎంహెచ్ఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్టు అధికారులతో సమావేశమైన ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

*భద్రాచలం ప్రభాతవార్త:*

మారుమూల గిరిజన గ్రామాలలో గిరిజనులు వారి ఆవాసాలకు చేరుకోవడానికి అటవీ ప్రాంతాలలో ఒక హెక్టార్‌లోపు బీటీ రోడ్ల నిర్మాణానికి, ఫారెస్ట్ డైవర్షన్ అనుమతుల కోసం సంబంధిత ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు త్వరితగతిన సర్వే చేసి ప్రతిపాదనలు సమర్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, గిరిజన సంక్షేమ శాఖ, ఫారెస్ట్ రేంజ్ అధికారులతో బీటీ రోడ్ల నిర్మాణానికి తీసుకోవలసిన చర్యలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల గిరిజన గ్రామాలకు బీటీ రోడ్ల



నిర్మాణానికి ఒక హెక్టార్‌లోపు ఫారెస్ట్ భూమి డైవర్షన్ అనుమతుల కొరకు పంపించడానికి పగడబంది సర్వే చేయాలని, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టే మండలాలు దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్, ములకలపల్లి, అశ్వాపురం, మణుగూరు మండలాల్లో నీ మారుమూల గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కొరకు ఫారెస్ట్ అనుమతుల నిమిత్తం ఫారెస్ట్ అధికారుల తీసుకోవలసిన చర్యలపై ఆయన సూచనలు ఇస్తూ, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులకు రోడ్డు సౌకర్యం తప్పనిసరి అని, అందుకు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు సర్వే చేసిన రిపోర్టు ఆధారంగా ఫారెస్ట్ భూమలకు ఆటంకం కలగుండా సంబంధిత ఫారెస్ట్ అధికారులు సర్వే రిపోర్ట్‌ను గమనించి, బిటి రోడ్ల నిర్మాణానికి అనుమతులు తప్పనిసరిగా ఇచ్చే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఆర్ అండ్ బి, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులు సర్వేను చాలా జాగ్రత్తగా చేపట్టి నివేదికలు త్వరితగతిన అందజేయాలని ఆయన అన్నారు. ఆర్ అండ్ బి ఈఈ హరిలాల్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, వివిధ ఫారెస్టర్ రేంజ్‌లకు సంబంధించిన డిఎఫ్ఓలు, ఎఫ్ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



ఎర్రుపాలెం, ప్రభాతవార్త :
టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీనవోలులో జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాబిరాబేగం టీఎస్‌యూటీఎఫ్ జెండాను ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎగురవేశారు. తరువాత జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ .. బదిలీలపై హై కోర్టులో నడుస్తున్న కేసు జూన్ 13కు వాయిదా పడడం విచారకరమని, కేసు వాయిదాను ముందుకు జరిపే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రయత్నం చేయాలని, తద్వారా వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు జరిగేటందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వేళ అది సాధ్యం కాని పక్షంలో తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు వాయిదా కల్పించాలని కోరారు. పాఠశాలల్లో ఖాళీల వలన విద్యార్థులకు నష్టం జరుగుతుందని, పదోన్నతులు ఇస్తేనే నియామకాలు ఖాళీలపై స్పష్టత వస్తుందని, కనుక వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు పూర్తి చేసి ప్రత్యక్ష నియామకాలకు నోటిపికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యర్శులు, బండారు నాగరాజు, అనుమోలు కోటేశ్వరరావు, మండల బాధ్యులు నీలం అజయ్‌కుమార్, నీలం సైదారావు, బండారుపల్లి రాజారావు, తషిరున్నిష బేగం, వై.చిన్ని, టి.వెంకటకృష్ణ, జీ.శ్రీనివాస్, డీ.వెంకటేశ్వర్లు, పాండు, రాము, లంక, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీవోఈ సెట్లో రత్నహిత ప్రతిభ

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదల చేసిన సీఈవో సెట్‌లో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామానికి చెందిన రత్నహిత ఎంపీసీ గ్రూపులో అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రంలోనే నెంబర్ వన్ కాలేజీగా పేరుపొందిన హైద్రాబాద్‌లోని గౌలిదొడ్డి ఐఐటీ కళాశాలలో సీటు సాధించారు. ఎర్రుపాలెం గురుకులంలో చదువుతున్న విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంకు రావడం అభినందనీయమని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## ఫైర్ వారోత్సవాల కరపత్రం విడుదల



మధిరటౌన్, ప్రభాతవార్త :
నేటి నుండి ఈనెల 20 వరకు జరగనున్న ఫైర్ వారోత్సవాలను సంబంధించిన కరపత్రాన్ని ఎంఈఓ వై.ప్రభాకర్ గురువారం ఆవిష్కరించారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రాణాలకు తెగించి అగ్ని ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడుతున్న ఫైర్ సిబ్బంది సేవలు అనిర్వచనీయం అని పేర్కొన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రమాదాల సంభవించినప్పుడు చక్కని తోడ్పాటు నిస్తున్న ఫైర్ సిబ్బంది సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాంఘిక కళాశాల వసతి గృహ వార్డెన్ మల్లారెడ్డి, ఫైర్ సిబ్బంది, షటిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మధిరకు చెందిన హితవాణికి డాక్టరేట్

మధిరటౌన్, ప్రభాతవార్త :



మధిరకు చెందిన జక్కేపల్లి హితవాణికి నేషనల్ ఇన్సిట్యూబ్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ నుండి రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ లభించింది. జీన్ డెలివరీ అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ పి.వి.శ్రీలక్ష్మి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. ఈమె పాఠశాల విద్యను వారి తండ్రి రాపాక వెంకట నరసింహారావు విద్యాలయ హై స్కూల్ పరకాల నందు, ఇంటర్, డిగ్రీ వరంగల్‌లో, ఎంఎస్‌సీ ఎన్ఐటీ వరంగల్‌లో పూర్తి చేశారు. హితవాణి భర్త డాక్టర్ జక్కేపల్లి పవన్‌కుమార్ కూడా ఎన్ఐటి వరంగల్ నుండే కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి డాక్టరేట్ పొంది ప్రస్తుతం ఎన్ఐటి తిరుచిరాపల్లిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. డాక్టర్ హితవాణి మాట్లాడుతూ.. తనకు డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ప్రయాణంలో అనునిత్యం తోడుగా ఉండి నాకు సహకరించిన తల్లిదండ్రులు, తోబుట్టువుల కృషి ఎంతగానో ఉందని కొనియాడారు. ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ట్రాక్టర్ బోల్తా... ఒకరు మృతి

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన పండితాపురం వద్ద గురువారం చోటు చేసుకుంది. ఐ.సూర్యాపేట జిల్లా అనంతగిరి నుండి పండితాపురంకు పెన్సింగ్ రాళ్ళలోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఫల్టీ కొట్టడంతో ఆ ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న అనంతగిరికి చెందిన యువకుడు చిన్నం ప్రవీణ్ (35) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన నకిరికంటి సతీష్, మంద సందీప్, సూరేపల్లి కిరణ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించారు. మృతదేహానికి పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. సంఘటన స్థలాన్ని ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది సందర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని బాబాయి కాంతయ్యసంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తెలిపారు.

## అయ్యప్ప భక్తమండలి అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు



కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:
అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కామేపల్లి అయ్యప్ప భక్త మండలి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కన్నమాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గట్ల వెంకటేశ్వర్లు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. కోశాధికారిగా కన్నమాల రాంబాబు, ఉపాధ్యక్షులుగా తంగిళ్ళపల్లి తిరుపతిరావులతో పాటు మరో 5గురిని నియమించటం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా 11మంది ఎన్నికైయ్యారు. అనంతరం కమిటీ నూతన అధ్యక్షులు కన్నమాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గట్ల వెంకటేశ్వర్లును వారు పూలమాలలు, శాలువాలతో కమిటీ బృందం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగం రామారావు, కన్నమాల రాంబాబు, తంగిళ్ళపల్లి తిరుపతిరావు, గట్ల వెంకటేశ్వర్లు, కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు. ,ఆలయ నిర్మాణానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతన అధ్యక్షులు కన్నమాల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## పెంజరమడుగులో శతాధిక వృద్ధురాలు మృతి


కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



పెంజరమడుగు గ్రామానికి చెందిన ఏపూరి రుక్మిణమ్మ (105) శతాధిక వృద్ధురాలు గురువారం సాయంత్రం మృతి చెందారు. కుటుంబీకుల కథనం మయేరకు ఇలా ఉన్నాయి. ఇప్పటివరకు తన పని తను చేసుకుంటూ ఎంతో ఆరోగ్యంగా జీవించిన ఆమె ఆకస్మికంగా మృతి చెందింది. మృతురాలు రుక్మిణమ్మకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.




## టీఎస్‌యూటిఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బోనకల్, ప్రభాతవార్త :
టీఎస్‌యూటీఎఫ్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు సద్దా బాబు జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఏర్పడి హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ రాష్ట్రంలో ఉపాధ్యాయల సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక సంఘం టీఎస్‌యూటీఎఫ్ అని అన్నారు. భవిష్యత్తులో సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుని ఉపాధ్యాయుల సమస్యలపై విద్యారంగ పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమాలు చేయాలని కార్యకర్తలను కోఆరు. ఈ వేసవి సెలవుల్లోనే బదిలీల పదోన్నతులు ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీ.ప్రీతం, జీ.రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు చంద్రప్రసాద్, రమేష్, గోపాలరావు, నరసింహారావు, లక్ష్మి, రాణి, సీనియర్ నాయకులు పిల్లలమర్రి అప్పారావు, ఉపాధ్యాయులు, కేజీబీవీ సిబ్బంది, గురుకులం పాఠశాలల రాష్ట్ర సబ్ కమిటీ కో.కన్వీనర్ లెవిస్ స్టన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన మెడికల్ క్యాంపు

బోనకల్, ప్రభాతవార్త :



మండలంలోని ఆళ్ళపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును గురువారం నిర్వహించారు. ఈ క్యాంపున సర్పంచ్ మర్రి తిరుపతి ప్రారంభించారు. ఈ క్యాంపులో ఎక్స్‌రేలు, రక్త పరీక్షలు, స్త్రీలకు సంబంధించిన సుమారు రూ.6వేల విలువ చేసే పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ .. ఎంతో మంది గ్రామప్రజలకు మంచి వైద్యం అందించి ఆరోగ్యం మీద అవగాహన కల్పించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ ఏరేనేస్ట్ పాల్, సంఘ సభ్యులు నరేష్, సురేష్, డాక్టర్‌లు శ్రీకాంత్, సావని, ఎన్ఎం నర్సు, టెక్కషన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని తద్వారా అంధత్వంను తరిమేయాలని సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీరాజు నాయక్, పంచాయితీ పాలకవర్గ సభ్యులు రాయల లక్ష్మయ్య, కన్నమాల వెంకటేశ్వర్లు గురువారం పిలుపునిచ్చారు. గోపాలపురం ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యులు, సిబ్బంది కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్ళద్దాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అందరికీ వెలుగులు అందించేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎమ్.రాజు, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ఏఎన్ఎం ఉష, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, ఏ.నిర్మల, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, ఆప్తాల్మిక్ రాజశేఖర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, కన్నమాల రాంబాబు, అజ్మీరా కుమార్, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# అమ్మికుంట, కొత్తచెరువులో పనులను పరిశీలించిన క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులు

మంచుపల్లి, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త: ఆజాదీకా అమృతసర్ మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారుల సూచనలతో మండలంలోని 4 ఇంక్లైన్ గ్రామ పంచాయతీలో గల అమ్మికుంట చెరువును పెనగడప గ్రామ పంచాయతీలోని కొత్తచెరువులను భూగర్భ జలాలు నశించకుండా నీటి సాంధ్రతను పెంచే ఉద్దేశమే అమృత లక్ష్యంగా పెట్టుకొని పనికి ఆహార పథకం ద్వారా చెరువులో పనిచేస్తున్న కూలీల పనులను జిల్లా క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులు గురువారం సందర్శించి పరిశీలించారు. చెరువులో పూడికలు తీస్తున్న పనితీరును, ఎండ తీవ్రత దృశ్య కూలీలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగు



చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ ఆఫీసర్లకు సూచించారు. ఏ చెరువులలో ఎంతమంది పనిచేస్తున్నారని, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:



జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని, ఘనంగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. రామవరంలోని మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగే ఈ వేడుకల్లో జిల్లా నలుమూలల నుంచి మాల సోదరులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల శివకుమార్, కొప్పరి నవతన్, గుడివాడ రాము, దాసరి అశోక్, కనకయ్య, మూర్తి, సోమరాజు, భాగ్యలక్ష్మీలు పాల్గొన్నారు.

## ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించిన టీఎన్ఆర్ ట్రస్టు

ములకలపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : పేదల ఆకలిని గుర్తించేదే పవిత్ర రంజాన్ పండుగ మాసమని, ఈ పండుగలో పేదలను భాగస్వామ్యం చేసి వారిని సంతోషంగా ఉంచడం ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మండల కేంద్రంలో టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు, మహ్మద్ ఖాజీమ్‌అలీ సహకారంతో 100 పేద కుటుంబాలకు రంజాన్ తోఫాను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎస్.కె.సాబీర్‌పాషా మాట్లాడుతూ నిరుపేద ముస్లీం కుటుంబాల అభ్యున్నతి కోసం చర్యలు చేపట్టాల్సిన పాలకులు తాత్కాలిక ఉపశమనాలతో, పండుగ కానుకలతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. వేలాది ముస్లీం కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన జీవనం గడుపుతున్నారని, గడిచిన 9 ఏళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరికోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టిన దాఖలాలు లేవన్నారు. సచార్ కమిటీ నివేదికను అమలుచేయాలని అనాదిగా ఉద్యమాలు జరుగుతున్నా పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ముస్లీం కుటుంబాలకు, నిరుద్యోగులకు బ్యాంకు రుణాలు అందించి స్వయం ఉపాధితో ప్రోత్సహించాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. రంజాన్ పండుగను పేద, ధనిక తారతమ్యం లేకుండా జరుపుకోవాలని, అందుకోసం టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు, మహ్మద్ ఖాజీమ్ అలీలు తమ సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, వెల్ఫేర్ సంస్థ అధ్యక్షులు ఎండీ.యూసఫ్, ఎంపీటీసీ జబ్బార్, ఎంపీటీసీ కొదుమూరి పుల్లారావు, ముస్లీం పెద్దలు, స్థానికులు గోపి, నరాటి రమేష్, జబ్బార్, ఖాసీమ్, జిలాని, నజీర్, ఖాదర్‌బాబా, సికిందర్, మేడిశెట్టి సూరయ్య, వీరునాయక్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలో బోర్డు చైర్మన్‌ను సస్పెండ్ చేయాలి : సున్నం

ములకలపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలో బోర్డు చైర్మన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని జడ్పీటీసీ, టీపీసీసీ కార్యదర్శి సున్నం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మాధారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ బోర్డును ప్రక్షాళన చేసి కొత్త బోర్డును ఏర్పాటు చేసిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈరోజు వరకు లీకేజీ వెనుక ఉన్న ప్రముఖుల పాత్రపై సరైన దర్యాప్తు చేసి చర్య తీసుకోలేదని ఆరోపించారు. సుమారు 30లక్షల మంది నిరుద్యోగుల పొట్టకొట్టిన ప్రముఖులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని, బోర్డును ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. నష్టపోయిన నిరుద్యోగులకు రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందించాలన్నారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపం

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త: ఇల్లెందు మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీలోని నెహ్రూనగర్ గ్రామంలో గత కొద్దిరోజుల్లో నిర్మించిన సిమెంట్ రోడ్డు నాణ్యతా లోపం వల్ల పగుళ్లు గురైంది. నాణ్యతా ప్రమాణాన్ని పాటించకుండా కాంట్రాక్టర్‌ను ప్రశ్నించిన గ్రామస్తులకు మీరు ఎవరికి చెప్పుకుంటారో వారికి చెప్పుకోండి అనే ధోరణిలో వాదనలు వెల్లువెత్తుతున్నాయి. మా రోడ్డు నాణ్యతగా లేదు మీరు పోసిన నెల రోజులకే మా రోడ్డు పగుళ్లకు గురైంది. పలుమార్లు చెప్పినా వినిపించుకోని కాంట్రాక్టర్ అవును నేనే పోషా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అనే భావనతో చెప్తున్నాడు. దీని వెనకాల అధికారుల ప్రోద్బలంతోనే కాంట్రాక్టర్ ఆ విధంగా మాట్లాడుతున్నాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## చీమలపాడు మారణహోమానికి బీఆర్ఎస్ సర్కార్‌దే బాధ్యత

### - బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కొత్తగూడెం, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలో తమదే అధికారం ఉందని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని పోస్టాఫీస్ అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు గురువారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... అండబలం, ఆర్థిక బలం, అధికార బలం ఉన్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం విర్రవీగుతుందని ఆరోపించారు. మరికొద్ది నెలల్లోనే తెలంగాణలో అధికార మార్పిడి ఖచ్చితంగా జరిగి తీరుతుందని జోష్యం చెప్పారు. ఘటనలో క్షతగాత్రులకు రూ.50 లక్షలు ఆర్థిక సాయంతో పాటు పూర్తి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, అదే విధంగా మృతి చెందిన కుటుంబాలకు రూ.కోటి పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు తొలి ముద్దాయి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు న్యాయం చేయలేక తిరిగి వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో దావత్‌లు సమ్మేళనాలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, అమాయక ప్రజలు, పేదలంతా ఆత్మీయ సమ్మేళనాలకు దూరంగా ఉండాలని, అధికార పార్టీ బెదిరింపులు, బుజ్జగింపులకు లొంగి ప్రాణాలమీదికి తెచ్చుకోవద్దన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్ రావు, సాయి, కోలా మల్లికా, నాగుల రవికుమార్, తాటి పాముల హరికృష్ణ, సందేల పవన్‌లు పాల్గొన్నారు.

# నేటి నుంచి సీపీఐ ప్రజాపోరు యాత్రలు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త: జిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వాల హామీల అమలు, దేశ సమగ్రత, సేమైక్యతను కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జిల్లాలో శుక్రవారం నుంచి తొలిదఫా ప్రజాపోరు యాత్రలు ప్రారంభం కానున్నాయి. భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలోని చర్ల ఏజెన్సీనసలో ఈ యాత్రలు ప్రారంభం కానున్నాయని, యాత్రలను సీనియర్ ఎడిటర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... ఏప్రిల్ 14 నుంచి మే 10వ తేదీ వరకు ప్రజాపోరు తొలిదఫా యాత్రలు జిల్లాలోని 25 మండలాలు, పట్టణాల మీదుగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మండల, పట్టణ, కేంద్రాలు, ప్రధాన గ్రామాల్లోని 28 సెంటర్లలో సభలు ఉంటాయని చెప్పారు. 14న భద్రాచలం నియోజకవర్గంలో, 15,16 తేదీల్లో పినపాక నియోజకవర్గంలో, 17న పినపాకలోని గ్రామాల్లో, 18న ఇల్లెందు



నియోజకవర్గంతో పాటు లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో, 19న అశ్వారావుపేట పరిధిలోని గ్రామాల్లో, జూలూరుపాడు, సుజాతనగర్ మండలాల్లో పోరుయాత్రలు జరుగుతాయని అన్నారు. తొలిదఫా చివరి రోజు 20వ తేదీన చుంచుపల్లి మండల పరిధిలోని గ్రామాలతో పాటు కొత్తగూడెం పట్టణ పరిధిలో పర్యటన అనంతరం రైల్వే స్టేషన్ సెంటర్ ముగింపు సభ ఉంటుందని చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఎమ్మెల్యే పరామర్శ

*సుజాతనగర్, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:* రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఇస్తారయ్యకుమారుడిని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పరామర్శించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంటెంట్ కుమారస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, బీఆర్ఎస్ నాయకులు సాంబయ్య, గాజుల సీతారామయ్య, కుమారస్వామిలు పాల్గొన్నారు.



## సొసైటీ డైరెక్టర్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

*సుజాతనగర్, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం సొసైటీ డైరెక్టర్ సేవ్యా నాయక్ మృతికి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సంతాపం తెలిపారు. మండలంలోని సర్వారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, దామోదర్ యాదవ్, హరిలాల్ నాయక్, రాందాస్, సురేష్, మంగీలాల్, కిషన్, భూక్యా బాల, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్‌గా దుర్గం రాంచందర్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్‌గా మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌ను నియమించి నట్లు సీఎండీ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. చీఫ్ లైజన్ ఆఫీసర్, జీఎం ఆర్జీ1 కలవల నారాయణ గత నెల 31వ తేదీన పదవీ విరమణ పొందిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలోసీనియర్ జీఎం, ఇటీవల మణుగూరు జీఎంగా బాధ్యతలు చేపట్టిన దుర్గం రాంచందర్‌ను సింగరేణి ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్‌గా నియమించడం జరిగిందని జీఎం పర్సనల్ వెల్ఫేర్ కే.బసవయ్య తెలిపారు.

## పాఠశాలలను సందర్శించిన అధికారులు

*చుంచుపల్లి, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:* మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు పోకలగూడెం హైస్కూల్, చంద్రుగొండ పాఠశాలలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజుశేఖర్, జిల్లా సమ్మిళిత విద్యాధికారి సైదులు సందర్శించారు. ఎస్ఏ2 పరీక్షల నిర్వహణ, మన ఊరు మన బడి పనులు పరిశీలించారు. మన ఊరు మన బడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు సరిగా లేవని, మంచి నాణ్యత ప్రమాణాలు పాటించాలని హెచ్ఎంలను, కాంట్రాక్టర్లను కోరారు.

## విద్వేషాలు లేని సమైక్య సమాజం కోసం పనిచేద్దాం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:* విద్వేషాలు లేని సమైక్య సమాజం కోసం పనిచేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కులాలు, మతాలు, వేరైనా ఒకరినొకరు గౌరవించుకుంటూ సేమభావంతో, లౌకిక తత్వంతో ముందుకు సాగుదామని అన్నారు. గురువారం కూలీలైన్ 23వ వార్డులో పేద ముస్లిం కుటుంబాలకు టీఎన్ఆర్ ట్రస్టు , ఎండీ ఖాజీంఅలీ సహకారంతో రంజాన్ తోఫా కిట్లను ఆయన పంపిణీ చేశారు. సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, గద్దం రాజయ్య, చిలక కృష్ణ, మరాటి మోహన్, బోయిన సత్యనారాయణ, మోత్కూరి శంకర్,



గూడెపు కృష్ణ, రామకృష్ణ, రఘు, రమేష్‌బాబు, హరినాథ్, బొల్లం చంద్రమౌళి, మహంకాళి నారాయణ, గౌస్ పాషా, మహిళా నాయకులు ఇందిర, దాసరి జ్యోతి, గూడెపు నాగమణి, పొట్లకాయల నాగమణి, మిట్టపల్లి కల్పన, జంజర్ల లక్ష్మీ, నజీర్ ఫైజుద్దీన్, బషీర్, సలీం, జలీల్, ఐలయ్య, ఏలూరి రాములు, రవీందర్, గద్దం ప్రభాకర్, రవి, లక్ష్మీ పాల్గొన్నారు.

## జేవీఆర్, కిస్టారం ఓసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



*కొత్తగూడెం, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జేవీఆర్‌వోసీ, కిస్టారం ఓసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. గురువారం రజాక్ తన బృందంతో జేవీఆర్‌వోసీ పీవో వెంకటాచారి, కిస్టారం ఓసీ పీవో నరసింహారావులను కలిసి కార్మిక సమస్యలపై చర్చించారు. వీటిలో ప్రధానంగా పీవీ నరసింహారావు కాలనీలో నీళ్లు, రోడ్లు, డ్రైనేజీ, దుమ్ము లేవకుండా రోడ్లపై వాటర్ స్ప్రే చేయించే విషయమై ఎస్‌టీపీని నిర్మించే విషయంలో కార్మిక కుటుంబాలకు దూరంగా నిర్మించాలని యాజమాన్యంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీలు జేఎస్ఆర్ మూర్తి, మురళి, రమేష్‌బాబు,చెన్నకేశవరావు, మాధవరెడ్డి, చారీ, కోన వెంకటేశ్వర్లు, ఘనపనేని శ్రీనివాస్, యూసుఫ్, క్రాంతి, కోటి, సురేష్, అఖిల్, నాగ ప్రకాష్, అశ్వక్, అంబ్రోస్‌లు ఉన్నారు.

## విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*పాల్వంచ, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:* పాల్వంచ ఏడోదశ స్టేజ్ వద్ద కేటీపీఎస్ ఆర్టిజన్ల సమస్యలు పరిష్కారం పోరాటం చేస్తున్న ఆర్టిజన్లకు మద్దతు తెలిపిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... అత్యంత ప్రమాదకరమైన రంగం విద్యుత్ రంగం అని, విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేస్తారని, అలాంటి విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేరానచల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. బ్రిటీష్ కాలంలో వాడిన ఆర్టిజన్ అనే పదాన్ని తీసుకొచ్చి కేసీఆర్ విద్యుత్ రంగంలో ప్రవేశపెట్టాడని, ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు వారి అర్హతలు తగ్గట్టుగా ఉద్యోగాలు ఇవ్వకుండా గ్రేడ్ విభజించి వారి శ్రమను వాడుకొని తగిన జీతాలు ఇవ్వడంలేదని, ఎంటెక్, బీటెక్, డిగ్రీలు చేసిన ఇంజనీర్, సబ్ ఇంజనీర్, జేపీఏలుగా ఉన్నారని, అదే చదువు చదివిన ఆర్టిజన్లు చదువుకు తగ్గ పని లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, బద్ది కిషోర్‌లు పాల్గొన్నారు.






## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : కామేష్

*పాల్వంచ, ఏప్రిలన 13 - ప్రభాతవార్త:*



ఆర్టిజన్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్ వద్ద ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న మహాధర్నాను మద్దతు తెలిపి మాట్లాడారు. ఆర్టిజన్ కారఖ్మికులకు పర్మినెంట్ చేయాలని, స్టాండింగ్ రూల్స్ రద్దు చేసి ఏపీఎస్ఈబీ సర్వీస్ రెగ్యులేషన్ చేయాలని, విద్యార్హత బట్టి ప్రమోషన్ సదుపాయం కల్పించాలని, ఒకే సంస్థ ఒకే రూల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, సాయి, జెట్టి ఆనందరావు, అల్లకొండ శరత్, అనీల్ పాల్గొన్నారు.

## చీమలపాడు అగ్నిప్రమాద ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షుడు భట్టు హన్సేన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం వల్ల అగ్ని ప్రమాద ఘటన జరిగిందని, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.2 లక్షలు ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. గుగులోత్ బద్రు నాయక్, ఇస్లావత్ రాందాస్, లావుడ్యా వెంకటేష్, బానోత్ నాగరాజు, ధరావత్ కృష్ణ నాయక్‌లు పాల్గొన్నారు.

## నూతన సీఐ వెంకటేశ్వర్లును కలిసిన కాంగ్రెస్ నాయకులు

*కొత్తగూడెం, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:* కొత్తగూడెం వన్‌టౌన్ సీఐగా నూతనంగా నియామకం అయిన సీఐ వెంకటేశ్వర్లుని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, వల్లపు వెంకటేశ్వర్లు, ఏలూరి రాజేష్ కుమార్, కల్లెపల్లి రాజు, వేలేటి వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, మొద్దు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# నేటి నుంచి సీపీఐ ప్రజాపోరు యాత్ర

**- పోస్టర్లను విడుదల చేసిన నాయకులు**

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:*



బీజేపీ కో హటావో... దేశ్‌కో బచావో... అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా జిల్లా సమగ్ర అభివృదిదద కోసం ఈ నెల 14వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా సాగుతున్న సీపీఐ ప్రజా పోరు యాత్రలను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. రామవరంలో సీపీఐ బ్రాంచి కార్యకర్తలు, నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని వాల్ పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సమితి కార్యదర్శి వై.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ ప్రజాపోరు యాత్రలను జయప్రదం చేయాలని కోరారు. పోడుభూములకు పట్టాలు, పేదలకు డబుల్ ఇళ్ళు, ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు, పెన్షన్లు, రైతుల రుణమాఫీ రేషన్ కార్డులు, పేదలకు పేదల బందు, డ్వాక్రా రుణాలు రద్దు, అసంఘటిత రంగ కారఇ్మకులకు సమగ్ర సంక్షేమ చట్టంతో పాటు కేంద్ర బీజేపీ మతోన్మాద, మనువాద ప్రజా వ్యతిరే కార్యక్రమాలు పోరు జాతాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జమలయ్య, పెయ్యాడ రంగారావు, పాటి మోహన్‌రావు, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లే వారి కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం నేంచి విగ్రహావిష్కరణకు వెళ్తున్న ప్రజలకు రవాణా సౌకర్యం, అల్పాహారం, భోజనాలు ఏర్పాటు, పార్కింగ్ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతీరాజ్, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ క్షేమంగా వెళ్లి వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత 125 అడుగుల విగ్రహం



ఆవిష్కరణకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి పూర్తి చేసిందని చాలా సంతోషంగా ఉందని అన్నారు. నియోజకవర్గానికి ఆరు బస్సులను ఏర్పాటు చేశామని, ప్రతీ బస్సు బయల్దేరినప్పటి నుంచి సభా ప్రాంగణానికి చేరే వరకు, అలాగే తిరిగి కార్యస్థానాలకు వచ్చే వరకు యాప్ ద్వారా పర్యవేక్షణ చేనున్నట్లు చెప్పారు. యాప్ ద్వారా ఎక్కడ ఉన్నామో లైవ్ లొకేషన్ తెలుస్తుందని, లైజన్ ఆధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మన జిల్లా తరపున పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నందున ఎల్‌బీ నగర్ నుంచి పారడైజ్ మీదుగా నెక్లెస్‌రోడ్‌కు చేరుకోవాలని అనానసరు. సభా ప్రాంగణంలో ఏ జిల్లాకు ఆ జిల్లా సిటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, మన జిల్లాకు కేటాయించిన స్థలంలో ఉండాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, పరిశ్రమల శాఖ జీఎం సీతారాం, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్‌లో తీవ్ర నీటి కొరత

**- ఖాళీ బిందెలతో మహిళల నిరసన**

**- పట్టించుకోని సర్పంచ్**

**- నిరుపయోగంగా మారిన వాటర్‌ట్యాంకు**



*ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:*

మండలంలోని నెహ్రూనగర్‌లో తీవ్ర నీటి కొరత ఏర్పడింది. పలుమార్లు విన్నవించుకున్నా అధికారులు ఎవరో పాట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. వాటర్ ట్యాంకు ఉన్నా అది నిరుపయోగంగా మారింది. స్థానిక సర్పంచ్ గ్రామాలను పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇల్లెందు మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న నెహ్రూనగర్‌లో తాగునీటి కోసం ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును నిర్మించి తమ గ్రామానికి మంచినీటి సరఫరాను అందించకుండా చోద్యం చూస్తున్నారంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అర్జీలను సమర్పించినా బేఖాతరు చేస్తున్నారంటూ మండిపడుతున్నారు. మంచినీటి శాఖ ఏఈ, డీఈ అధికారులు వెంటనే స్పందించి వేసవిలో గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందు లను పరిషనకరించడానికి స్పందించాలని వారు కోరుతున్నారు. ఈ నిరసనలో గ్రామ పెద్ద మాలోత్ ధన్సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సమ్మాన్ సేవింగ్స్‌పై అవగాహన

*అశ్వాపురం,ఏప్రిల్13,ప్రభాతవార్త.*

2023-24కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ మహిళలకోసం ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై అశ్వాపురం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని తొమ్మిది బ్రాంచ్‌ల పోస్ట్ మాస్టర్,అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్‌లకు సబ్ పోస్ట్‌మాస్టర్ సత్యభాస్కర్ ఆధ్వర్యంలో గురువారం గౌతమీనగర్‌లోని కార్యాలయంలో ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోస్టల్స్ సురేందర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం 31.3.25వరకు మాత్రమే అమలులో వుంటుందని, కనీస పెట్టుబడి 1000రూపాయల నుండి 2లక్షలవరకు డిపాజిట్ చేయవచ్చని,వడ్డీరేటు గరిష్టంగా 7.5శాతం చెల్లిస్తుందని,అత్యవసరంగా తీసుకోవాల్సివస్తే వడ్డీలో 2శాతం తగ్గించుకొని ఆరుమాసాల తర్వాత ఎప్పుడైనా తీసుకోవచ్చని,లేదా సంవత్సరం తర్వాత పెట్టుబడిలో 40శాతం తీసుకోవచ్చని,ఒకే ఖాతా తెరవాలని,జాయింట్ ఎకౌంట్‌లకు అవకాశంలేదని తెలిపారు.19సంవత్సరాలు నిండిన యువతులు,మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని తెలిపారు.

# స్వార్ధ రాజకీయాలతో సింగరేణి భవిష్యత్తు ప్రమాదం

**- బీఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్**

*కొత్తగూడెం, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:*

"కన్నతల్లికి అన్నం పెట్టనోడు... పిన్నతల్లికి బంగారు గాజులు చేయిస్తారట.. సింగరేణి యాజమాన్యం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో వాటా కొనుగోలుపై బిడ్‌లో పాల్గొంటారన... సింగరేణి ప్రధాన వ్యాపారం, నైపుణ్యం బొగ్గు తీయడం కదా అయిన కానీ సింగరేణి ప్రాంతంలోని 4 బొగ్గు బ్లాకుల కోసం మాత్రం బిడ్డింగ్‌లో పాల్గొనదంట... స్వార్ధ రాజకీయ నిర్ణయాలతో సింగరేణి భవిష్యత్తు ప్రమాదం అని బీఎంఎస్ వేజ్‌బోర్డు మెంబర్, కార్యదర్శి మాధవ్‌నాయక్ అన్నారు. గురువారం రాత్రి బీఎంఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ చట్టం ద్వారా దేశంలోని బొగ్గు గనులు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు వేలం ద్వారా పొందాలని, ఉన్న అట్టి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్వార్ధ రాజకీయంతో సింగరేణిలోని బొగ్గు బ్లాక్‌లను కేటాయింపులను వేలంలో పాల్గొనకుండా సింగరేని యాజమాన్యంపై ఒత్తిడి చేస్తూ మరోపక్క ఇతర రాష్ట్రం ఒరిస్సాలోని బొగ్గు గనుల వేలం పొల్గాన్నట్లుగానే వీఎస్‌పీ వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో వాటా కొనుగోలు కోసం బిడ్‌లో పాల్గొనడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సింగరేని ద్వారా చేయించడం సింగరేణి సంస్థను బలి చేయడానికి పూనుకోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, జీవీ కృష్ణారెడినడ, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, నరేంద్రబాబు, సంగం చందర్, శ్రీనివాస్, సతీష్, యాకూబ్‌లు పాల్గొన్నారు.

# ఛలో మంచిర్యాల పోస్టర్ ఆవిష్కరణ

*ఖమ్మం,ప్రభాతవార్త ఏప్రిల్ 13:*

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో గురువారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావెద్‌లు కలిసి ఛలో మంచిర్యాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ సంపదను, ప్రజా ఆస్తులను అదానీకి దారధత్తం చేసి అవినీతికి పాల్పడుతున్న అంశాలపై రాహుల్‌గాంధీ ప్రశ్నించడంపై అనర్హత వేటు వేసి, నివాస భవనాన్ని ఖాళీ చేయమని చెప్పడం కేంద్ర ప్రభుత్వానిది పిరికిపంద చర్య అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఇటువంటి పరిణామాలు ఎన్నడూ చూడలేదని, మహాత్మాగాంధీ సూచించిన అహింసా మార్గాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఒక ప్రత్యేకస్థానంలో నిలిపితే మోడీ ప్రభుత్వం అశాంతి, హింస మార్గాల ద్వారా ప్రజల మధ్య మతపూరిత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా, ఆయనకు మద్ధతుగా ఉంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న లక్ష్యంతో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా ఈనెల 14న మంచిర్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచిర్యాలలో జరిగే సభలో జనం పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. లిక్కర్, లీకేజీలో ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిలు కాలం వెళ్లదీస్తున్నాం న్నారని, ప్రశ్నించిన వారిపై అక్రమ అరెస్ట్‌లు, దాడులకు పాల్పడుతు న్నారన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాపోలు జయప్రకాష్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, సైదులు, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, ఓబీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్సిపై విద్యుత్ ఉద్యోగులు 17 నుండి సమ్మెకు సిద్ధం

*పినపాక ప్రభాతవార్త:*



పిఆర్సి అమలులో జరుగుతున్న జాప్యానికి నిరసనగా విద్యుత్ ఉద్యోగులు ఏప్రిల్ 17 నుండి నిరవధిక సమ్మెకు దిగాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు సమ్మెలో పాల్గొంటున్నట్లు జేఏసీ చైర్మన్ వెంకటేశ్వర్లు(1104యూనియన్) తెలియజేశారు. ఈ సందర్భంగా ఇ బయ్యారంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురువారం కరకగూడెం, మణుగూరు ఉద్యోగులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1999-2004 కాలంలో నియమించబడిన ఉద్యోగుల కోసం ఈపీఎఫ్‌ను, జీపీఎఫ్ సదుపాయంగా మార్చడం, విద్యుత్తు వినియోగాల్లోని చేతివృత్తుల వారి డిమాండ్లపై ప్రతిష్టంభన కొనసాగిందన్నారు. గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ సంఘంపై యాజమాన్యం వైఖరి పట్ల ఉద్యోగులు నిరాశగా ఉన్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. యాజమాన్యం, టీఎస్పీ జేఏసీ మధ్య జరిగిన చర్చలు విఫలమవడంతో ఏప్రిల్ 17 నుండి సమ్మె చేయాలని, అత్యవసర సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. . 17 నుంచి నిర్వహిస్తున్న సమ్మెను విద్యుత్ ఉద్యోగులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యోగులు న్యాపరమైన సమస్యల పరిష్కారం కోసం జరిపే సమ్మెకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్, డీఈ జీవన్‌కుమార్, కో చైర్మన్ బి.రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ వెంకటరాజు(సీఐటీయూ), ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు ఉదయ్ రత్న కుమార్, ఉద్యోగుల సంఘం బీసీ నాయకులు సీతారాములు, ఉద్యోగుల ఓసీ అసోసియేషన్ నాయకు రాలు, ఇ బయ్యారం ఏఈ కావ్య, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గణిత, సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో హార్వెస్ట్‌కు స్టేట్‌ఫస్ట్ ర్యాంక్

ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

సీమో ఎడ్యుకేషన్ వారు ప్రతియేటా రాష్ట్రాలవారీగా నిర్వహించే గణిత, సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకుతో పాటు, 10లోపు 20 ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరానికి గాను రెండు విడతలుగా సీమో ఎడ్యుకేషన్స్ వారు గత ఫిబ్రవరిలో రాష్ట్రాలవారీగా నిర్వహించిన సంబంధిత పరీక్షలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనే తమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి టి. శ్రీజిత్ గణిత ఒలింపియాడ్‌లో ప్రథమ ర్యాంక్ సాధించడం గర్వకారణమన్నారు. 6వ తరగతి నుండి ఎ. విహాన్ 2వ ర్యాంక్, బి. రోహన్ 4వ ర్యాంక్, జి. అర్జున్ 10వ ర్యాంక్, 7వ తరగతి నుండి ఎ. మనోమ్నర్ఘూన్సీ 6వ ర్యాంక్, పి. జెదిద్యాజోష్ సార్థక్ 10వ ర్యాంక్, ఎస్. రేవంత్ కుమార్ 10వ ర్యాంక్, 8వ తరగతి నుండి కె. శ్రియ 5వ ర్యాంక్, జి. వరుణ్ శ్రీ చైతన్య 6వ ర్యాంక్, షేక్. రయాన్ అర్ఫత్ 9వ ర్యాంక్, 9వ తరగతి నుండి సి.హెచ్. కృష్ణ మాదుర్ 10వ ర్యాంక్, రేవంత్ కుమార్ 8వ ర్యాంక్, కిలారు పన్విక్ 3వ ర్యాంక్, బి. లక్షిత 10వ ర్యాంక్, 10వ తరగతి నుండి బి. భార్గవి 11వ ర్యాంకులు సైన్స్ ఒలింపియాడ్‌లో సాధించారన్నారు. అదేవిధంగా గణిత ఒలింపియాడ్‌లో 7వ తరగతి నుండి ఆర్. లక్ష్మీ శర్వాణి 4వ ర్యాంక్, 9వ తరగతి నుండి రేవంత్ కుమార్ 4వ ర్యాంక్, 10వ తరగతి నుండి పి. రోహిత్ 4వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీరెడ్డి, ఐఐటి బ్రాంచ్ ఇంఛార్జ్‌లు, సిహెచ్. ఉమా మహేశ్వరరావు, నాగరాజు తదితరులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.






## జ్యూయలరీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



నగరంలోని వైరారోడ్ గ్రౌండ్ గాయత్రి హోటల్ నందు తీర తిబరుమల్ జ్యూయలరీ ఎగ్జిబీషన్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు ఈ ఎగ్జిబీషన్ అందుబాటులో ఉంటుందని, నగర ప్రజల అభిరుచికి అనుగుణంగా అన్ని రకాల నగలను ఈ ఎగ్జిబీషన్లో ఉంచారన్నారు. ప్రజలు సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిజాం నావాబుల కాలం నుండి నగల వ్యాపారంలో రాణిస్తూ, ఖమ్మం నగరంలో ఎగ్జిబీషన్ నిర్వహిస్తున్న నిర్వహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, 44వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ, సంస్థ నిర్వాహకులు పంకజ గుప్తా, ఎగ్జిబీషన్ మేనేజర్ మహమ్మద్ యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారులకు ఉచిత మందుల పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



సంకల్ప డేకేర్ సెంటర్ రితన్య హాస్పిటల్ నందు సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు గురువారం ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పిల్లల వైద్యులు, సీనియర్ హెమటాలజిస్ట్ డాక్టర్ రమణ దండమూడిముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులత్లో చిన్నారులు రక్తం దొరక్క చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు రక్తదానంపై అవగాహన కలిగి తలసేమియా చిన్నారులకు కొరకు రక్తదానం చేయాలని కోరారు. అదేవిధంగా చిన్నారుల తల్లిదండ్రులు పిల్లల హిమోగ్లోబిన్ 9 శాతం తగ్గకుండా చూసుకోవాలని, సకాలంలో మందులు వాడుతూ పిల్లల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ప్రస్తుతమున్న తలసేమియా చిన్నారులను కాపాడుకుంటూనే భవిష్యత్ తరాలకి ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే వివాహానికి ముందు ప్రతి ఒక్కరు హెచ్‌బి ఏ-2 పరీక్ష చేయించుకోవాలని, మేనరికపు పెళ్ళిళ్లు చేసుకున్నట్లైతే వ్యతిరేకించాలని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా నిర్విరామంగా తలసేమియా చిన్నారులు హైదరాబాద్ రాకుండా ఖమ్మంలోనే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థలు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ నారాయణమూర్తి, కోశాధికారి పావని, సంస్థ బాధ్యులు రవిచందర్, ఉదయ్ భాస్కర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపండ్ల మేళాను ప్రారంభించిన మేయర్, సుడా చైర్మన్

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళాను గురువారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఖమ్మం నగర ప్రజలకు మామిడిపండ్లను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం బండినపల్లి, పెద్దరసాలు, చిన్నరసాలు, చెరుకు రసాలు అందుబాటులో ఉన్నాయని, 15 రోజుల తర్వాత అల్ఫాన్సా, దశేరి, హిమాయత్ రకాలు అందుబాటులో ఉంటాయని, అదేవిధంగా పచ్చడి కాయలు ఆర్డర్లపై అందిస్తామన్నారు. కార్పొరేటర్ విజయ, 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, హార్టికల్చర్ ఆఫీసర్ అనసూయ ు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచాలి: ఐఎఫ్‌టీయూ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచాలని కోరుతూ గురువారం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి. రామయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ శలువాలు, పొగడ్తలతో ముంచేస్తున్నారే తప్ప తగిన జీతభత్యాలు ఇవ్వట్లేదన్నారు. ఒకపక్క ధరలు ఆకాశాన్ని అంటుతుంటే చాలీచాలనీ జీతాలతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు జీతం 26000లకు పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, యూనియన్ నాయకులు కిన్నెర నారాయణ, కాంతయ్య, మోహన్, పుల్లయ్య, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్టూ మమాసభలను జయప్రదం చేయండి

జూలూరుపాడు, ఏప్రిల్ 13 - ప్రభాతవార్త:

ఈ నెల 16, 17, 18 తేదీల్లో జరిగే ఇఫ్టూ జాతీయ మహాసభలను కారఇ్మకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురి గోపాలరావు పిలుపునిచ్చారు. గురువారం జూలూరుపాడు మండలంలోని పడమటి నర్సాపురం గ్రామంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఈ మహాసభలో చర్చించడంతో పాటు గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ, ప్రదీప్, పోటు ప్రసాద్, రాజు, తులసి, శంకర్, లక్ష్మీలు పాల్గొన్నారు.




## చీమలపాడు ఘటనలో గాయపడిన క్షత్రగాత్రులకు పొంగులేటి పరామర్శ

**- ఐదుగురు బాధిత కుటుంబాలకు**

**రూ.25వేలు చొప్పున ఆర్థికసాయం**

ఖమ్మం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో జరిగిన బాణాసంచా పేలుడు ఘటనలో గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐదుగురు క్షత్రగాత్రులను ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా గాయలబారి నుంచి కోలుకోవాలని దేవుడిని ప్రార్థించారు. బాధితులను పరామర్శించిన వారిలో బొర్రా రాజశేఖర్ తదితరులు ఉన్నారు.






# బీఆర్ఎస్‌కు పొంగులేటి వర్గీయులు రాజీనామా

కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలానికి 200 మంది పొంగులేటి వర్గీయులు గురువారం బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. మండలంలోని రాళ్ళవాగు వద్ద పొంగులేటి వర్గం ముఖ్యకార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసుకొని బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా యర్రా సురేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నుండి ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఎటువంటి నోటీసులు అందించ కుండా సస్పెండ్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అందుకు గాను మండలంలోని సీనన్న వర్గీయులం రాజీనామా చేసి ఆయన వెంటే నడుస్తామని తెలిపారు. పొంగులేటికి ప్రజాధరణ ఉందని ఆయన ఎప్పుడూ ప్రజలతోనే ఉంటారని



ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నందుకు ఆయనతో ఎలాంటి చర్చలు జరపకుండా నోటీసులు ఇవ్వకుండా వేటు వేయడం తగదని నియంతపాలనను తలపిస్తుందని అన్నారు మా నాయకుడి వెంటే పయనము ఉంటుందని ముక్త ఖంటంతో అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తె సత్యనారాయణ, బిజ్జ రామనాధం, జలగం కృష్ణ, పడిగె సమ్మయ్య, గడ్డం రాజేష్, భూక్య రాందాస్, తధితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన కాంపెల్లి కనకేష్ పటేల్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్13:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌజ్ నందు శుక్రవారం తెలంగాణ మున్నూరుకాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు, పాల్వంచ కోఆపరేటీవ్ సొసైటీ వైస్ ఛైర్మన్ కాంపెల్లి కనకేష్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గాండ్ల సురేష్, బిల్లా సీతారాములు, మద్దుల వీరమహన్‌రావు, తోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షా బస్టాండ్‌లో చల్లని నీరు

**-మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్13:



మణుగూరు పట్టణంలోని ఆర్టీసీ సురక్షా బస్టాండ్ నందు వేసవి నేపథ్యంలో ప్రయాణీకుల దహార్తిని తీర్చేందు కొత్తగా ఫ్రిడ్జ్ ఏర్పాటు చేసి చల్లని త్రాగునీరు అందజేస్తున్నట్లు మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి. స్వామి తెలిపారు. ఆయన శుక్రవారం సురక్షాలో కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్‌ను ప్రారంభించి మాట్లాడారు. మణుగూరు డిపో నుంచి అమలాపురం, తిరుపతి, హైదరాబాద్ తిరిగే పాత బస్సు సర్వీసుల స్థానంలో కొత్త బస్సులు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు.

## మారుమూల గిరిజన గ్రామాలలో ఆయుర్వేద వైద్యశిబిరం

అశ్వాపురం,ఏప్రిల్13,ప్రభాతవార్త.

మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన వేములూరు, మనుబోతులగూడెంలో గురువారం మండల ఆయుర్వేద వైద్యాధికారిణి గుమ్మడి అరుణ, డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని మనుబోతులగూడెం సర్పంచ్ ఏనిక స్వరూప ప్రారంభించారు. శిబిరంలో 300మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీచేశారు. శిబిరానికి హాజరైన రోగులకు ఆయుర్వేద జీవనశైలిని తెలిపే కరదీపికలను అందజేశారు. ఉపసర్పంచ్ కొమరం రామ్‌ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కోడి నరేంద్రకుమార్, ఏనిక శివాజి, స్టాఫ్ ఎస్ఎన్ఓ రాధిక, ఆశా కార్యకర్త మునెమ్మ పాల్గొన్నారు.



## అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్13:



మణుగూరు మండల కేంద్రంలోని సమితిసింగారం, ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీల అభివృద్ధి పనులకు మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారిలు శుక్రవారం శంకుస్థాపనలు నిర్వహించారు. ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ కేవీ రావు, సర్పంచ్‌లు బచ్చల భారతి, జంపేశ్వరీ, ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, ఏఈ రామారావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, పాల్గొన్నారు.

## తునికాకు రేట్లు పెంచాలి : చందా మధు

కరకగూడెం,ప్రభాతవార్త:



నిప్పులు కురిపిస్తున్న భానుడు..ఉధృతంగా వీస్తున్న వడగాడ్పులకు ఒకవైపు అడవి జంతువులు ఇటువంటి భయానక పరిస్థితుల్లో తునికాకు సేకరణ సమయం ఆసన్నమవుతోంది. మునుపెన్నడూ లేని విదంగా ఎండలుకూడా మందుగానే విజృంభిస్తున్నాయి. తునికాకు కట్ట రేటు పెంచాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉన్నా..ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. మండుతున్న ఎండలతో గిరిజనం బెంబేలెత్తుతున్నారు. వారికి గిట్టుబాటుధర కల్పిచాలని తునికాకు కార్మికులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని 50 ఆకుల కట్టుకు రూ3,50 చెల్లించాలని పినపాక నియోజక టీడీపీ నాయకుడు చందా మధు డిమండ్ చేశారు. చిన్న పిల్లల నుంచి వృద్దుల వరకు చంకకు జోలె..నీటి బుర్రలు ధరించి ఆకు సేకరించడం ఎన్నో ఏండ్లుగా కొనసాగుతుందని వీరి ద్వారా ప్రభుత్వానికి కోట్లలోనే ఆదయం సమకూరుతుంది, కానీ ప్రభుత్వ కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తోందని అన్నారు. మండలంలో తునికాకు సేకరణ ఏబి యూనిట్లుగా సేకరణ చేస్తున్నారు. తునికాకు కార్మికులకు గత సవంత్సరానికి చెందిన డబ్బులు కూడా రాలేదు. ఉన్నతాధికారులు స్పందించి వారికి డబ్బులు ఇవ్వాలని ఆయన డిమండ్ చేశారు.

## బాధిత కుటుంబానికి సీపీఎం పార్టీ ఆర్థికసాయం

అశ్వాపురం,ఏప్రిల్13,ప్రభాతవార్త.



మల్లెలమడుగు గ్రామపంచాయతీలో ఇటీవల తేనెటీగల దాడిలో మృతిచెందిన గొడ్ల గంగులు కుటుంబానికి గురువారం గ్రామ సీపీఎం నాయకులు ఐదువేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ సర్గం బాలనర్సయ్య మాట్లాడుతూ మృతుడు ఎన్నోయేండ్లుగా చుట్టుప్రక్కల అనేక గ్రామాలలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా ఎనలేని సేవలందించాడని, నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోలిపురం నర్సిరెడ్డి, బొడ్డు రాములు, దండి రాములు, పగడాల అశోక్‌కెడ్డి, తూము వెంకన్న, కొప్పుల పద్మ, ఐతంరాజు ఉపేందర్, రెడ్డిరాజుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**బీఎస్పీ జిల్లా ఇంచార్జీ నల్లగట్ల రఘు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్13:

ఖమ్మం జిల్లా చీమలపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళంలో భాగంగా బాణసంచా కాల్చడంతో ఇళ్లు దగ్ధమై ముగ్గురు ప్రాణాలు పోవటానికి, ఎనిమిది మంది తీవ్రంగా గాయపడటానికి కారణమై బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులపైన వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు బీఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనం పేరుతో అమాయక ప్రజల ప్రానాలు తీశారన్నారు. మృతుల కుంటుంబాలకు ఉద్యోగంతో పాటు కోటిరూపాయలు, గాయపడినవారికి రూ.50లక్షలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాకా వెంకటేశ్వర్లు, పీకా మల్లిఖార్జునరావు, ఎర్రోళ్ల అనిల్ పాల్గొన్నారు.



# మతి భ్రమించి మాట్లాడేవారికి ప్రజలే బుద్ధి చెబుతారు

## - ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు, ప్రభాతవార్త : మతి భ్రమించి మాట్లాడేవారికి ప్రజలే బుద్ధి చెబుతారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. టేకులపల్లి మండల కోయగూడెం పంచాయతీ ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు నుంచి సంపత్‌నగర్ వెళ్లే రహదారిలో కోయగూడెం వద్ద రూ.1.50 కోట్ల ఎఫడీఆర్ నిధులతో నిర్మించి తలపెట్టిన వంతెన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ





సందర్భంగా కోయగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అభివృద్ధే అస్త్రం.. సంక్షేమ పథకాలే సమాధానమన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లినా నూతనంగా సీసీ రోడ్లే దర్శనమిస్తాయని తెలిపారు. ప్రజల హృదయాలలో బీఆర్ఎస్ పార్టీ బలంగా నాటుకు పోయిందని స్పష్టం చేశారు. అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూస్తున్నారని, సంక్షేమ పథకాలను లబ్ధి పొందుతున్నారని, దీనికంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నేడు అరచేతిలో ప్రపంచం అన్నట్లుగా చేసే ప్రతి కార్యక్రమం కొననఇన సెకన్ల వ్యవధిలో ప్రతి ఒక్కరికి చేరుతుందని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఆపడం ఎవరి తరం కాదని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఇల్లెందు నియోజకవర్గంలో ప్రతి మారుమూల పల్లెలో నూతన సీసీ రోడ్ల వేస్తూ ప్రజలకు రహదారిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గత ఎన్నో ఏళ్లుగా వంతెన సౌకర్యం లేక వర్షాకాలం వస్తే ఇబ్బందులు పడుతూ ఈ ప్రాంతం గుండా వెళ్లే వారు నానాయాతన పడ్డారని ఇక ఆ ఇబ్బందులు తొలగి పోనున్నాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌ను విమర్శించే వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు లబ్ది పొందుతున్న ప్రజలు సమాధానం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. నేడు మాయమాటలు చెప్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రతి ఒక్కరూ చదువుకున్న వారు కావడంతో సామాజిక మాధ్యమాల ద్వారా తెలిసి పోతుందన్నారు. ఎన్ని కుయుక్తులు, కుతంత్రాలు, అబద్దాలు చెప్పినా గ్రామాలు, పట్టణాలలో జరిగే అభివృద్ధిపై ప్రజలు గమనిస్తున్నారని ప్రత్యర్థులకు చురకలు వేశారు. రైతు బీమా, రైతుబంధు, కల్యాణలక్ష్మి, దళితబంధు, ఇలాంటి ఎన్నో పథకాలు ఉన్నాయని ప్రజలు అనుభవిస్తున్నారని, కొంత మంది స్వార్థ పూరిత రాజకీయాలకు తెర లేపడం శోచనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ప్రభంజనాన్ని ఆపడం ఎవరి తరం కాదన్నారు. విమర్శించే వారికి ప్రజాక్షేత్రంలో ప్రజలే సరైన రీతిలో సరైన సమయంలో సమాధానం చెప్పడం ఖాయమన్నారు.

**తన్నింటి వాసాలు లెక్కపెడుతున్న కోరం..**

కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు తిన్నింటి వాసాలు లెక్కబెడుతున్నారని అన్నారు. పదవి పోయి నిరాశగా ఉంటున్న కోరం కనకయ్యకు జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి ఇచ్చి సన్మానిస్తే, ప్రతిష్ట కల్పించిన పార్టీకే అప్రతిష్టపాలు చేయాలని ప్రయత్నించడం విచారకరమన్నారు. సీఎం కేసీఆర్ బీఫాం ఇస్తే ఆయనను జెడ్పీటీసీగా గెలిపించేందుకు తాను ప్రతి గ్రామంలోని ఇంటింటికి తిరిగి స్వయంగా ప్రచారం చేసి ఆయనను గెలుపులో ప్రధాన పాత్ర పోషించానన్నారు. అలాంటి కోరం కనకయ్య అవన్నీ మరిచి తనను, తన కుటుంబంపై విషం చిమ్మడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి పెట్టిన బిక్ష వల్ల గెలిచిన తాను జెడ్పీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆ పదవిలో కొనసాగే అర్హత కనకయ్యకు లేదని



ఎమ్మెల్యే అన్నారు. తనను ఆయన సొంతూరు కోయగూడెంలో ప్రజలు ఎల్లప్పుడూ అభిమానిస్తూ ఆదర్శి ఉన్నారని ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని ఎప్పుడూ మరిచి పోనన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందంర్, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఎంపీపీ భూక్యా రాధ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు, ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, ఎంపీటీసీ జాల సంధ్య, సర్పంచులు మాలోత్ సురేందర్, మాలోత్ రాజేందర్, బానోత్ ఆలియా, బోడ సరిత, భూక్య చిన్ని, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, దళపతి శ్రీనివాసరాజు, లక్కినేని శ్యామ్, బర్మావత్ శివకృష్ణ, ఉండేటి బసవయ్య, బానోత్ రవినాయక్, బానోత్ నాగేందర్, ఇస్లావత్ బాలు, కాలే ప్రసాదరావు, గుగులోత్ కృష్ణ, భూక్యా సైదులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య కూడా హాజరయ్యారు.

# నిరుపేదలకు ఇళ్లు మంజూరీ చేయాలి

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇళ్లు లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు మంజూరీ చేయాలని, సొంత స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం ఇవ్వాలని బీఎస్ఎస్ఎం తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ మద్దిశెట్టి సామేలు, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఫర్ పీపుల్ నేషనల్ ప్రెసిడెంట్ ఉన్నం జ్ఞానసుందరిలు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం లచ్చాతండాలో గురువారం భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్, అణగారిన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. 2005 కంటే ముందు నుంచి సాగు చేసుకుంటున్న పోడు రైతులకు పట్టా హక్కులు కల్పించాలని, గిరిజన పూజారులకు నెలసరి వేతనాలు మంజూరీ చేయాలని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో



డీఎస్ఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి ఊకె భవాని, బానోత్ జ్యోతి, ఈసం నాగలక్ష్మి, రచ్చ సుజాత, వర్స మంగ, ఈసం నర్సమ్మ, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు వర్స వెంకన్న, గరిడేపల్లి రవి, ఈసం రవి, గుగులోత్ రమేష్‌నాయక్, గుగులోత్ నాగేశ్వరరావునాయక్, సూరె సీతారాములు, భూక్యా రవి పాల్గొన్నారు.

# ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లెందు, ప్రభాతవార్త : టీఎస్ యూటీఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని గురువారం టేకులపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు భూక్య కిశోర్‌సింగ్ మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ, హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ ఉపాధ్యాయులను పట్టి పీడిస్తున్న అంప్రెంటీస్ విదానాన్ని రద్దు కొరకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడు నాగటి నారాయణ 13 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొంటే అప్రెంటీస్ విధానం రద్దు అయిందని



గుర్తు చేశారు. తెలంగాణలో 2018లో కేజీవీబి పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు 12వ నెల జీతాన్ని పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమైందని గుర్తు చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు 12 నెలల వేతనాన్ని చెల్లించాలని, ఐటీడీఏ పీవో విన్నవించామని, తమ ప్రాతినిధ్యం మేరకు వారికి 12 నెలల వేతనం వచ్చిందన్నారు. కొంతమంది నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి సీఆర్‌టీలను మాయమాటలతో కృతజ్ఞత సభలు అంటూ మభ్య పెడుతున్నారని దానిని తాము ఖండిస్తున్నామన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, గుర్తు చేశారు. టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ జెండాను సులానగర్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎగురవేయగా, జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంగతాయి, నరసింహారావు, నాయకులు మాన్‌సింగ్, వీరన్న, రాంచందర్, చందర్‌రావు, నాగు, లక్ష్మ, హరికుమార్, సుజాత, కృష్ణవేణి, హైమవతి, సుజాత, రమేష్, నరసింహారావులు పాల్గొన్నారు.




## ఇల్లెందు ఏరియాలో పర్యటించి జీఎం (ఐఅండ్‌పీఎం)



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో జీఎం (ఐఅండ్‌పీఎం) ఎ.రవికుమార్ గురువారం పర్యటించారు. జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులతో నూతన జేకే-5 ఉపరితలగని పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య నూతన జేకే-5 ఉపరితలగని కొరకు చేస్తున్న పనుల వివరాలు, రెమిడేయేషన్ పనులలో భాగంగా ఓసీ ప్రభావిత గ్రామాలకు సింగరేణి సంస్థ ద్వారా చేసిన పనుల వివరాలను, కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా నిరుద్యోగ యువతకు, మహిళలకు కల్పిస్తున్న ఉచిత శిక్షణ వివరాలను వివరించారు. అనంతరం జీఎం (ఐఅండ్‌పీఎం) ఎ.రవి కుమార్ అధికారులకు తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో డీజీఎం (ఐఅండ్‌పీఎం) డీవీ రామారావు, డీజీఎం ఫైనాన్స్ బి.వెంకట రామచంద్ర, ఎస్టేట్ అధికారి పి.మహేశ్వర్, సర్వేయర్ మంగీలాల్ పాల్గొన్నారు.

## దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతున్న ప్రధాని



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : దేశ సంపదను కార్పోరేట్ వ్యక్తలకు, సంస్థలకు ప్రధాని మోదీ దోచి పెడుతున్నారని డీసీసీ మాజీ కార్యదర్శి బానోత్ కిషన్, బానోత్ విజయలక్ష్మిలు ఆరోపించారు. ఇల్లెందు పట్టణంలోని అయితా పంక్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోదీని ప్రశ్నిస్తున్న రాహూల్‌గాంధీ పట్ల బీజేపీ కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాహూల్ గాంధీకి మద్దతుగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర మంచిర్యాలకు చేరుకునే సందర్భంగా ఈనెల 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఇల్లెందు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో మాలోత్ లాల్‌సింగ్‌నాయక్, మాలోత్ కిషన్‌నాయక్, మాలోత్ విజయలక్ష్మి, మాలోత్ అశోక్‌బాబు, భట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌టీల కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

ఇల్లెందు, ప్రభాతవార్త : ఆశ్రమ పాఠశాలల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ అర్థాంతరంగా తొలగించిన 33 మంది సీఆర్‌టీల పునర్నియామకం చేయడంతో పాటు, మరో 19 మంది సీఆర్‌టీలకు నూతనంగా ఉత్తర్వులు ఇప్పిచడంతో ఈనెల 14న జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సీఆర్‌టీల కృతజ్ఞ సభను నిర్వహిస్తున్నట్లు పీఆర్‌టీయూ ఇల్లెందు మండల అధ్యక్షుడు డి.రమేష్ తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే సీఆర్‌టీలకు అందని ద్రాక్షగా చిరకాల కోరిగా ఉన్న 12 నెలల వేతనాన్ని మంజూరీ చేయించడం జరిగిందని వివరించారు. వీరి సమస్యలపై పీఆర్‌టీయూ చేస్తున్న నిరంతరం కృషికి విశ్వాసాన్ని చాటుకుంటూ కృతజ్ఞతగా సభను ఏర్పాటు చేశారని వివరించారు. సభకు పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్సీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శితో పాటు ఇతర ప్రధాన నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు ఇతర బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.




# బి.ఆర్.యస్ కు మూకుమ్మడి రాజీనామాలు



*అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

మండలంలో బి.ఆర్.యస్ పార్టీకి గురువారం ఎదురుదెబ్బ తగిలింది. బి.ఆర్.యస్ మండల ప్రధాన కార్యదర్శి పర్సా వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ బోడా పద్మలతో పాటు సుమారు 100 కుటుంబాలు నియోజకవర్గనాయకులు జారే ఆదినారాయణ సమక్ష ంలో మండల కేంద్రంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బి.ఆర్.యస్ సభ్యత్వానికి మూకుమ్మడి రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రతి ఇంట్లో ఓ అభిమాని ఉన్నాడని, మండంలోని ప్రతి గ్రామంలో ఇక నుండి రాజీనామాలు ఉంటాయని,ఆయన ఏ పార్టీకి వెళ్ళినా ఆయనతో కలిసి నడవటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలకు దగ్గరగా ఉండటమే తప్ప ఏనాడు బి.ఆర్.యస్ కు వ్యతిరేకంగా మాట్లాడలేదని, శీనన్నకు సరైన నాయకుడు జిల్లాలోనే లేడని, ఏ నాయకునికైనా ప్రజాబలం ముఖ్యమన్నారు. ఇప్పటికే పార్టీలో ఉండి చాలా నష్టపోయారని, తన దారి తను చూసుకుంటుంటే లేనిపోని అపవాదులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, శీనన్నకు జరిగిన అన్యాయానికి సంఘీభావంగా మూకుమ్మడి రాజీనామాలు చేయటం జరిగిందన్నారు. రాజీనామా చేసిన వారిలో మండల ఉపాధ్యక్షులుధారావత్ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి వీరబోయిన నాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు మరీదు వేణు, వార్డుసభ్యులు, అభిమానులు ఉన్నారు.

# చేపల వేటకు వెళ్ళి యువకుడు మృతి





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

చేపల వేటకు వెళ్ళి యువకుడు మరణించిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన కురసా చందు(17) కూలి పని లేక పోవడంతో సరదాగా చేపలు పట్టేందుకు సమీప కొత్త మామిళ్ళవారిగూడెం వద్ద గల చెరువు వద్దకు వెళ్ళారు. ఈ క్రమంలో చెరువులో ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈతగాళ్ళ సహాయంతో చందును బయటకు తీసుకువచ్చారు. కాగా సమాచారం అందుకున్న ఎస్ఐ రాజేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# నాది కాని భూమి నాకొద్దు....

## నా పాస్ బుక్ నుండి ఆ భూమిని తొలగించండి...

*తహాశీల్దార్‌కి దరఖాస్తు చేసుకున్న రైతు*

*కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*



నాది కాని భూమి నాకొద్దు...నా పాసు బుక్ నుండి ఆ భూమిని తొలగించండి...అని ఓ రైతు కామేపల్లి తహాశీల్దార్ కోట రవికుమార్‌కు గురువారం లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... జాస్తిపల్లికి చెందిన పాయల ముత్తయ్య తనకు మంజూరైన తెలంగాణ ఫాస్ బుక్‌లో 329/ఇ/1లో విస్తీర్ణం ఎ 3.19 కుంటలు భూమి నాది కాదని, కావున తన పాస్ బుక్ నుండి ఎ 3.19 గుంటలను తొలగించమని టీమ్ 33నందు ధరఖాస్తు చేసుకున్నాడు.ఈ విషయం చాలా హర్షించదగ్గ విషయం.మండలంలోని రైతులు, ప్రజలు ఆ రైతును అభినందిస్తున్నారు.ఇతర రైతులు కూడా ఈ రైతును ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఇలాంటివి చోటు చేసుకున్న ఎడల వారు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తహాశీల్దార్‌కి దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు.

# సమ్మేళనాల పేరుతో అమాయకులను బలి చేస్తారా

## హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీ మంత్రి సంభాని

*సత్తుపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతార్త:*



ఆత్మీయ సమ్మేళనాల పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అమాయకులను బలి తీసుకుంటున్నారని, టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజి మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆరోపించారు.

సత్తుపల్లి మండలంలోని 32 వ రోజు హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా కిష్టాపురం,, నారాయణపురం గ్రామాలలో ఆపార్టీ జెండాను మాజీ మంత్రి సంభాని ఆవిష్కరించారు. అనంతరం వారు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి అంటూ రాహుల్ గాంధీ సందేశ ప త్రాలతో పాటు కేంద్ర రాష్ట్రాల వైఫల్యాల పై రూపొందించి చార్జ్‌షీట్‌ను ప్రజలకు ప్రజలకు అందజేశారు. కారేపల్లి మండలం, చీమలపాడులో జరిగిన ఘటనలో అమాయక ప్రజలు చనిపోవడం బాధాకరంగా ఉందని ఆత్మీ య సమ్మేళనాల పేరుతో చేస్తున్న రాజకీయాలు ప్రజల పాలిట శాపంగా మారాయని మృతి చెందిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతో పాటు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, పట్టణ అధ్యక్షులు కె. సాల్మన్ రాజు, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేస్, సీనియర్ నాయకులు చీకటి చిట్టయ్య, మహిళా కాంగ్రెస్ అ ధ్యక్షులు కణపర్తి కుమారి, జ్యోతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగుపల్లి లో ఉచిత మెగావైద్యశిబిరం

*దమ్మపేట రూరల్ ,ఏప్రియల్ 13 ప్రభాతవార్త :*



స్థానిక మండలపరిదిలోని నాగుపల్లి గ్రామంలో నేడు ఉచితమెగా వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన న్యూస్టార్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో భారతరత్న,భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ సురేష్ రామాల నిర్వహిస్తున్నట్లు స్థానిక నాగుపల్లి సర్పంచ్ ఇస్లావత్ నాగమణి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా న్యూస్టార్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ సురేష్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు రామాల కృష్ణయ్య,భూషమ్మ ల ఆశిస్సులతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత కొంతకాలంగా నిరుపేద ప్రజలకు వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ మెగా వైద్యశిభిరాన్ని సత్తుపల్లి పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు కూసంపూడి నరసింహారావు చేతులమీదుగా ప్రారంబించనున్నట్లు తెలిపారు. ఈ శిభిరంలో న్యూస్టార్ చిల్డ్రన్స్ వైద్య నిపుణులు రామాల సురేష్, అశోక్ నర్సింగ్‌హోమ్ జనరల్ వైద్యులు అశోక్, ఎముకలు,కీళ్ళ వైద్యనిపుణులు కస్తూరీరామ్ హాస్పటల్‌కు చెందిన చావా సత్యప్రసాద్, స్త్రీ లవ్యాది, ప్రసూతి వైద్యనిపుణులు గుళ్ళపల్లి రమ్య తమ వైద్యసేవలను నిరుపేదలకు ఉచితంగా అందజేయడానికి రానున్నట్లు సురేష్ పేర్కొన్నారు. సత్తుపల్లి పట్టణం, దమ్మపేట మండలాలనుండి దాదాపుగా 300మంది ఈ శిభిరానికి హాజరుకావచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక గ్రామపెద్దలు పొన్నగంటి వెంకయ్య, కందిమళ్ళ లక్ష్మీనారాయణ,దేశిరెడ్డి మాధవరెడ్డి, కృష్ణారావు,యంపిటిసి ఆంగోతు భాస్కర్,వైస్ సర్పంచ్ కందిమళ్ళ సర్వేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఇస్లావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయాలి



*దమ్మపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ పార్టీ తలపెట్టిన ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు పిలుపు నిచ్చారు. ఈ మరకు ప్రజాపోరుయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ దమ్మపేట మండల వ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ ప్రజాపోరుయాత్రను తీసుకువెళ్ళాలని అన్నారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నేపధ్యంలో 18వ తేదీన మండల కేంద్రం దమ్మపేట బాలాజీ సెంటర్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగెళ్ళమూడి శివకృష్ణ, మండల సహాయ కార్యదర్శి సంకుపాక ధర్మ, జాన్‌బీ, రాయల మురళి, ఈశ్వరి, జానీభేగం, నక్క నాగమణి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులను అభినందించిన ఏఎస్పీ పంకజ్

*భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :*

ఈ నెల హైద్రాబాద్‌లోని శంషాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులకు రెండు బంగారు పథకాలు, ఒక సిల్వర్ పథకం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ గురువారం తన కార్యాలయంలో అభినందించారు. ఏఎస్పీ మాట్లాడుతూ .. క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఎంతో ఉల్లాసాన్నిస్తాయని తెలిపారు. అంతేకాకుండా ప్రతి వ్యక్తి కూడా ప్రతి రోజు ఉదయం కనీసం ఒక గంట అయినా సరే వ్యాయామం చేయాలని సూచించారు. ఈ క్రీడాకారుల విజయానికి కారణమైన కోచ్ జీ.వీ.రామిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా చరవాణీల ద్వారా పట్టణంలోని పలు క్రీడా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి.మల్లేష్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ తిరుమలరావు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టీ.వసంతరావు, బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ ట్రెజరర్ బోగాల వీరారెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు, విద్యార్థులు అభినందించినట్లు జీ.వీ.రామిరెడ్డి పేర్కొన్నారు.

# చీమలపాడు ఘటన దురదృష్టకరం

## -మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు పంపిణీ-డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 13

చీమలపాడులో జరిగిన ఘటన దురదృష్టకరమని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్‌రావు అన్నారు సింగరేణి మండలం చీమలపాడులో జరిగిన సిలిండర్‌పేలిన ఘటనలో మృతి చెందిన కుటుంబాలను గురువారం పరామర్శించారు. గేటురేలకాయలపల్లికి చెందిన దర్మసోతు లక్ష్మణ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేస్తానని ఎంఎల్ఏ ఇచ్చిన హామీ మేరకు బాదిత కుటుంబాలకు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటన తమతో పాటు బిఆర్ఎస్ పార్టీని కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేసారు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు బాదిత కుటుంబాలకు డబుల బెడ రూం ఇళ్లు మంజూరి చేయడంతోపాటు పిల్లల విద్యాభివృద్ధికి అన్ని విదాల సహకరిసా _తమని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ ముత్యాల సత్యనారాయణ, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్, ముత్యాల వెంకట

# పేదరికం అనేది చదువుకు అడ్డురాదు



వైరా, ఏప్రిల్13,ప్రభాతవార్త:

పేదరికం అనేది చదువుకు అడ్డురాదు. పేదరికంలో ఉండి చదువుకున్న వాళ్ళు గొప్పవాళ్ళు అయ్యారు. జ్ఞానం అనేది పట్టుదలతో సాధించే ఆయుధం. చదువుతూనే ఉన్నత గౌరవాన్ని సంపాదించిందొక పాప. ఆ పాప పేరు కనకపూడి అఖిల. వైరా మండలం నారపనేనిపల్లి గ్రామానికి చెందిన కనకపూడి ప్రసాద్ కుమార్తె అఖిల, పట్టుదలతో చదివి ఏప్రిల్14న అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఢిల్లీలో ప్రసంగించే అవకాశాన్ని సాధించింది. కనకపూడి అఖిల ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ పిజి నాల్గో సంవత్సరం చదువుతుంది. అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రసంగించడానికి జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో పోటీ పడింది. జాతీయస్థాయిలో 20వ స్థానం, రాష్ట్రస్థాయిలో 7వ స్థానం, ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించి ఏప్రిల్14న అంబేద్కర్ జయంతి రోజు ఢిల్లీలో ప్రసంగించే అవకాశాన్ని సాధించింది. కనకపూడి అఖిల సాధించిన ఈ గౌరవం వారు గ్రామానికి, వారి కుటుంబానికి, ఎ ా రి స వ ా జా ని కి ఆదర్శం గ ా నిలిచిం దని పలువురు గ్రామస్థులు, పెద్దలు, ప్రజా స్వామ్యవాదులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మున్ముందు అఖిల మరిన్ని గౌరవాలను గుర్తింపులను తేవాలని విద్య ఉద్యోగపరంగా ఉన్నతస్థాయిలో ఉండాలని కొరకొప్పు రామారావు ఆకాంక్షించారు.

## శాంతి నిలయంలో అన్నదానం



వైరా, ఏప్రిల్13,ప్రభాతవార్త:

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో భవిత శ్రీ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సిలివేరు శ్రీను, సిలివేరు సత్యవతి దంపతుల కఉమారుడు ప్రొప్రైటర్ సిలివేరు రామకృష్ణ బోనకల్‌లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు ఉన్న దివ్యాంగ అనాథ పిల్లలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. సిలివేరు రామకృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన రెబ్బవరం గ్రామస్థులు గుత్తా నాగరాజు 25 కేజీలు, గుత్తా రామకృష్ణ 25 కేజీలు, పుల్లారావు, తులసి దంపతులు 50 కేజీలు మొత్తం 100 కేజీల బియ్యంను వాంతి నిలయంకు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సిలివేరు రామకృష్ణ మాట్లాడుతూ అనాథలు దైవ స్వరూపులని, వారికి ఒక్కపూట ఆకలిని తీర్చే అవకాశం కలిగినందుకు ఎంతగానో సంతోషిస్తున్నామని అన్నారు. ఇలాంటి అనేక రకాల సేవా కార్యక్రమాల్లో నాకు తోడుగా నిలిచిన ప్రతిఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ఫీ, సిస్టర్ బిజిలి, వాలంటీర్లు ప్రేమ, సంజన, శ్రుతి తదితరులు పాల్గొన్నారు.

## గుట్టబడిలో శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



వైరా, ఏప్రిల్13,ప్రభాతవార్త:

రేచర్ల శ్రీకాత్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వైరా గుట్టబడిలో 167 మంది పేద పిల్లలకు స్వీట్లు, కారా పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగబత్తిని భాస్కర్‌రావు మాట్లాడుతూ పేద పిల్లలకు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రేచర్ల శ్రీకాంత్ ఈ రకంగా కార్యక్రమం చేయడం అనేది చాలా సంతోషించదగ్గ పరిణామం అని వారికి ఆ భగవంతుడు అష్టైశ్వార్యాలు ప్రసాదించాలని కోరారు. అనంతరం పిల్లలందరికీ స్వీట్లు, కారా పంచిపెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమక్షంలో రేచర్ల శ్రీకాంత్‌కు చిరు సత్కారం చేశారు.

## తాగునీటి ఎద్దడి రాకుండా తగు ఏర్పాట్లు తీసుకోవాలి



వైరా, ఏప్రిల్13,ప్రభాతవార్త:

వైరా పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ సూతకాని జైపాల్ కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు నెలలు త్రాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున తగు ఏరానపట్లు తీసుకోవాలని, పన్నుల వసూళ్ళు వంద శాతం వసూలు చేయాలని, ప్రజల నుండి వచ్చే వినతులు నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తెచ్చినట్లయితే కమీషనర్‌తో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. అంతేకాకుండా వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 20 వార్డుల్లో కాల్వ పూడికలు, శానిటైజేషన్ తగిన సమయంలో చేయాలని చైర్మన్ జైపాల్ సిబ్బందికి తెలియజేశారు. ఈ సమావేశంలో కమీషనర్ పితాని వెంకటేశ్వర్లు, ఏఈ అనిత, జెఏవో స్వప్న, టిపిఎస్ ప్రశాంత్, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.




## క్షతగాత్రులను పరామర్శించిన పొంగులేటి



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 13

చీమలపాడులో సిలిండర్ పేలిన ఘటనలో గాయాల పాలైన 5గురు క్షతగాత్రులను గురువారం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఒక్కో బాదిత కుటుంబానికి రూ. 25వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేసారు తేజావత్ భాస్కర్ , ఆంగోతు రవికుమార్, పి ఎస్ సందీప్, కె శ్రీనివాసరావు, ఎన్ వెంకన్నల కు అందజేసారు. భవిష్యత్‌లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు వీలైనంత త్వరగా కొలుకోవాలని దేవుడ్ని ప్రార్ధించినట్లు చెప్పారు. పరామర్శించిన వారిలో రాజశేఖర్ ఉన్నారు.

## బాధితులను పరామర్శించిన మంత్రి కెటిఆర్

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 13



సింగరేణి మండలం చీమల పాడు ఘటనలో గాయాలపాలై హైదరాబాద నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాదితులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట , ఐటి మంత్రి కెటిఆర్ పరామర్శించి బాదితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు మంత్రితోపాటు రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరావు, వద్దిరాజు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి దేవాలయానికి వితరణ



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 13

మాదారం పంచాయతీ పరిదిలోగల గంగమ్మతల్లి దేవాలయ వార్షిక కార్యక్రమాలకు గురువారం మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ కుటుంబసభ్యులు రూ. 25116లను వితరణగా ఆలయ కమిటి చైర్మన్ జె వెంకటేశ్వర్లు, అఖిల పక్ష నాయకులకు అందజేసారు. సర్పంచ్ మాట్లాడుతూ తమ కుటుంబం అమ్మవారికి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. యాదవ కుటుంబసభ్యులందరికీ అందుబాటులో ఉంటానని సేవ చేయడానికి ముందు వరుసలో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలోబాగంరూపా నాగేశ్వరరావు,ఉపసర్పంచ్ వెంకట అప్పారావు, కోయల శ్రీనివాసరావు, కిలారు విజయ, తన్నీరు స్వరూప, బి సౌజన్య, బానోతు లాలు, యాదవ ప్రముఖులు బట్టు సంగయ్య నరసయ్య పంతం కోటయ్య నవీన్, నరేష్, బట్టు లింగయ్య, గ్రామస్తులు రామ్మూర్తి, ప్రభాకర్, నరసింహారావు, లక్ష్మీనారాయణ, కోటయ్య బందెల్లి, వెంకన్న ఎర్రయ్య కోటేశ్వరరావు రమేష్, మోతీలాల్,రవి, సుదీర్ పాల్గొన్నారు.

## పది మందికి ఉచిత కంటి ఆపరేషన్‌లు

వైరా, ఏప్రిల్13,ప్రభాతవార్త:

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెంకి చెందిన ఐదుగురికి, ఖమ్మంకు చెందిన ఐదుగురికి ఉచిత కంటి ఆపరేషన్‌లు చేశారు. ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్స్ అందరికి పండ్లు, బ్రెడ్ అందించారు. ఈ కార్యక్రమంలో వుండ్రు శ్యామ్ బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్, వుండ్రు వరలక్ష్మి, డాక్టర్ కృష్ణచైతన్య, డాక్టర్ రవిచంద్ర, వుయ్యూరి రామకృష్ణ, కె.గోపి, పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కల్లూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్, రెవెన్యూ విభాగం మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పెదబోయిన కృష్ణవేణి, ఎంపిటిసి బుర్రి భవాని, మల్లికా గ్రామ సమాఖ్య కొనుగోలు కమిటీ ద్వారా తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్),



డిఆర్‌డిఏ కొనుగోలు పౌరసరఫరాల సంస్థ సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్‌డిఓ మెరుగు విద్యాచందన, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌బాబు, ఎఎంసి డైరెక్టర్లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ, డిఎస్పి రామాంజనేయులు, సిఐ హనూక్, ఎస్ఐ రఘు, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, డిఆర్‌డిఏ ధాన్యం కొనుగోలు సెంటర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి. దర్గయ్య, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. వెంకట రామారావు, సివిల్ సప్లై డిఎం సోములు, డిఎస్ఓ రాజేందర్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, లక్కినేని నీరజా రఘు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పసుమర్తి చందర్‌రావు, టీఆర్ఎస్ అధ్యక్షుడు పాలెపు రామారావు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్, చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, వాసిని నారాయణరావు, కమ్యూనిటి కోఆర్డినేటర్ వెంకట రావమ్మ, గ్రామ సమాఖ్య కొనుగోలు కమిటి సభ్యులు రామలక్ష్మి, సరిత, రమాదేవి, మాధవి, శివ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**కల్లూరులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం....**

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో జిల్లాలోనే మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌లతో కలిసి



సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ బీరవల్లి శ్రీనివాసరావు, ఇస్మాయిల్, సర్పంచ్ రావి సూర్యనారాయణ, బానోతు కృష్ణ, శివలీల కృష్ణ, వైస్ సర్పంచ్ గంగవరపు రాంబాబు, కల్లూరు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో గ్రామ సభ



తల్లాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం తహశీల్దార్ గంట శ్రీలత అధ్యక్షతన నరసింహారావుపేట రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం. 68పై రెవెన్యూ శాఖ సర్వే నిర్వహించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వేలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేందుకు నా శాయ శక్తుల కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి వనజ, సర్పంచ్ మారెళ్ళ మమత, తహశీల్దార్ గంట శ్రీలత, వీఆర్ఏలు, పంచాయితీ కార్యదర్శి, రెవెన్యూ సవార్డినేట్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన హిందువులు



కల్లూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

కల్లూరులోని ఎన్ఎస్‌పిలో ఉన్న మస్‌జిద్‌లో హిందూ ముస్లింలు ప్రత్యేక నమాజ్ కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎండి. అన్వర్, వక్తలు ఖురాన్‌ను బోధించి సందేశాన్ని అందించారు. రంజాన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. హిందూ ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, ఎంపిడిఓ రవికుమార్, అమీరుద్దీన్, అనీఫ్, సైదల్లి, సురేందర్, శ్రీనివాస్, ముస్లింలు, హిందువులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన పోలీసులకు రివార్డు అందజేసిన ఏఎస్పీ పంకజ్



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఇటీవల ఘరానా దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్‌లు సూర్యారావు, శంకర్, లక్ష్మణ్‌లను ఏఎస్పీ పరితోష్ పంకజ్ క్యాష్ రివార్డులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ నాగరాజు రెడ్డి పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ అనుదీప్



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవలు శాఖ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పోస్టర్ల్, పాంప్లెట్‌లను భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతులమీదుగా అగ్నిమాపక శాఖ భద్రాచలం సిబ్బంది గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజేఎఫ్ ములుగు జిల్లా ఇంచార్జ్‌గా అనిల్‌రెడ్డి

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ములుగు జిల్లా ఇంచార్జ్‌గా కర్ర అనిల్‌రెడ్డి నియమితులయ్యారు. గురువారం సికింద్రాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో ఆయనకు ములుగు జిల్లా బాధ్యతలను అప్పగించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా అక్రిడిటేషన్ మెంబర్‌గా, యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న అనిల్‌రెడ్డి భద్రాద్రి జిల్లాలో సంఘం బలోపేతానికి తనదైన శైలిలో ఎనలేని కృషి చేశారు. జిల్లాలో మిగతా యూనియన్‌ల కంటే అత్యధిక సభ్యత్వాలతో పాటు టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని ముందు వరుసలో ఉంచారని రాష్ట్ర కమిటీ కొనియాడింది. అనిల్‌రెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్ర కమిటీ తన మీద నమ్మకంతో ములుగు జిల్లా బాధ్యతలు



అప్పగించిందని, సంఘాన్ని బలోపేతం చేయ డంతో పాటు జర్నలిస్టులం దరిని ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తా మన్నారు. ములుగు జిల్లా బాధ్యతలు స్వీకరించిన అనిల్‌రెడ్డిని పలువురు జర్నలిస్టు యూనియన్ నాయకులు, జర్నలిస్టులు అభినందించారు.




## జర్మియ బాబుకు ఎమ్మెల్యే సండ్ర నివాళి



కల్లూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

పాస్టర్ జర్మియ బాబు జ్ఞాపకార్ధ కూడిక సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కార్యక్రమానికి హాజరై జర్మియ బాబు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుమారైను అక్కున చేర్చుకుని ఓదార్చారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## సిపిఐ పోరు యాత్రను జయప్రదం చేయండి

పెనుబల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీకో హటావో.. దేశ్ కో బచావో.. అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సిపిఐ ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా యాత్ర 14వ తేదీన ప్రారంభమై మధ్యాహ్నం గం. 12.00లకు వియం. బంజరకు చేరుకుంటుందని, అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, అక్కడే సభ నిర్వహించి భోజన విరామం అనంతరం యాత్ర బృందం కల్లూరు, తల్లాడ, ఏన్కూరుకు చేరుకుంటుందని తెలిపారు. పెనుబల్లి మండలంలోకి ప్రవేశించిన యాత్రకు మోటార్ సైకిళ్ళ ర్యాలీతో స్వాగతం పలకాలని కోరారు. యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు పాల్గొంటారని సుధాకర్ తెలిపారు. ప్రజా పోరు యాత్ర జయప్రదానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రంజాన్ తోఫా పంపిణి



తల్లాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో రైతు వేదికలో రంజాన్ తోఫా కిట్లను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. తహశీల్దార్ గంటా శ్రీలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, రంజాన్ మాసంలో ముస్లింలకు తోఫా పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, జట్పీటిసి దిరిశాల ప్రమీల, విడిసి కమిటి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

తల్లాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



బస్వాపురం గ్రామంలో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు. గురువారం సండ్ర మాట్లాడుతూ అట్టడగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి అమోఘం అని, ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారానే అనేక పదవులు పొందారని సండ్ర గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారా యణ గ్రామస్థులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

# రేణుకాచౌదరిని అడ్డుకున్న పోలీసులు

### పోలీసుల వైఖరి రేణుకా ఆగ్రహం

*కామేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరిని కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామం వద్ద పోలీసులు గురువారం అడ్డుకున్నారు.

అందుకు సంబంధించిన వివరాలు రేణుకా చౌదరి,కాంగ్రెస్ నాయకుల కథనం మేరకు ఇలా





ఉన్నాయి.ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడులో జరిగిన ప్రమాద సంఘటన పై బాధిత కుటుంబాలను పరామిర్శించేందుకు కారులో వెళ్లుతున్న రేణుక చౌదరిని అడ్డుకున్నారు.దీంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు.దీంతో పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు వాగ్వాదం చోటుచేసుకుంది.పోలీసుల వైఖరి పట్ల రేణుకా ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రేణుక చౌదరిపై కేసు నమోదు

పోలీస్ విధులను ఆటంకపరిచినందుకు, దౌర్జన్యంగా విధులలో ఉన్న ఎస్సైకి గాయం చేసినందుకు మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, రాయల శ్రీనివాసరావు, పగడాల మంజుల, యడవల్లి కృష్ణ, మానవత్ రాయ్, దారావత్ రామ్మూర్తి నాయక్, డాక్టర్ రాంచందర్ నాయక్, రామసహాయం మాధవిరెడ్డి మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు.సీసీఎస్ ఎస్సై గిరిధర్‌రెడ్డిని గాయపరిచినందునకు అతని ఫిర్యాదు మేరకు డీసీఎం వాహనం అద్దాలు



ధ్వంసం చేసినందుకు గాను పలు సెక్షన్ల కింద వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

# అందరికీ ఆరాధ్యదైవం బీఆర్ అంబేద్కర్

## 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం నేడు జాతికి అంకితం : సండ్ర





*సత్తుపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతార్త:*

రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ నామకరణం చేయడం శుభ పరిణామమని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో సంకల్పదీక్షతో, పట్టుదలతో ఈ భవనానికి ఆ మహనీయుడి పేరు పెట్టడం సంతోషించదగిన విషయమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జ్ఞానదీపిక సంస్థ బాధ్యులు కుమారి థామస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన, వకృత్వ పోటీలకు హాజరైన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కార్యమ్రానికి వేము రత్నాకర్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ కులానికో, మతానికో చెందిన వ్యక్తి కాదని,అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యదైవమని ఆయన అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో పరిపాలన భవనానికి డా. బీఆర్. అంబేద్కర్ పేరు పెట్టలేదని, దేశ చరిత్రలో మొట్ట మొదటి సారిగా తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెందుతుందని అన్నారు. అదే విధంగా హైదరాబాదులో ఆయన జయంతి సందర్భంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని మహారాష్ట్రకు చెందిన 98 సంవత్సరాల వయస్సు ఉన్న పద్మభూషణ అవార్డు గ్రహీత ఈ విగ్రహాన్ని సుందరంగా తీర్చి దిద్దారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. భారత రాజ్యాంగాన్ని గొప్పగా రచించిన మహనీయుడు డా.బీఆర్ అంబేద్కర్ అని, మన రాజ్యాంగాన్ని ఇతర దేశాల నేతలు కూడా అనుచరిస్తున్నారని ఆయన అన్నారు. ఇంతటి మహనీయుడిని స్మరించుకోవ డానికి సత్తుపల్లి నడి ఒడ్డున అంబేద్కర్ విగ్రహంతో పాటు ఆయన సర్కిల్‌ను దళిత ఎమ్మె ల్యే నైన నేను ఏర్పాటు చేసుకోవడం ఆ మహనీయుడికి నా హయంలో ఏర్పాటు చేసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ స్థలంలో రూ. 2 కోట్లతో వచ్చే ఏడాది బీఆర్. అంబేద్కర్ జయంతి నాటికి కొత్త ఆడిటోరియం ఏర్పాటు చేసుకుందామని అన్నారు. రాష్ట్రంలో సచివాలయానికి డా. బిఆర్. అంబేద్కర్ పేరు లాగా న్యూ ఢిల్లీలో నూతంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి కూడా బీఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీ, ఎస్సీ చట్టాన్ని కొందరు రాజకీయంగా వాడుకుంటున్నారని ఈ చట్టాన్ని చాలా మంది దుర్వినియోగం చేస్తున్నారని, ఇలాంటి విధానాలను తాము వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు.ఈ చట్టం విషయంలో అసలైన వారికి అన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే సండ్ర ఆవేధన వ్యక్తం చేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావులు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సీహెచ్. సుభాషిణి, ఎంపివో టి. కృష్ణ, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, హైస్కూల్ హెడ్ మ్టాసర్ చిత్తులూరి ప్రసాద్, వై. రత్నాకర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె. రఫి, అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్స్ మేకల భవాని శ్రీనివాస్, వీర పనేని రాధికబాబి, షేక్. చాంద్‌పాషా, అనీల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలిక నేపాల్‌లోని నేషనల్ క్యాంపుకు ఎంపిక అవ్వడం గర్వకారణం : పీవో

*భద్రాచలం ప్రభాతవార్త:*

చర్ల ఏకలవ్య మోడల్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న బాలిక కల్తీ ప్రవీణ రాక్ క్లైమింగ్ ఈవెంట్, నేపాల్‌లో జరుగుతున్న నేషనల్ క్యాంపుకు సెలెక్ట్ అవడం చాలా గర్వకారణమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు అన్నారు. గురువారం తన చాంబర్లో రాక్ క్లైమింగ్ ఈవెంట్ సెలెక్ట్ అయిన కల్తీ ప్రవీణను ప్రిన్సిపాల్, పిడి, ఆమె తల్లిదండ్రుల సమక్షంలో సన్మానించి అభినందిస్తూ, అతి చిన్న వయసులో నేషనల్ క్యాంపుకు సెలక్ట్ అయిన ప్రవీణ ఇల్లందు మండలం, ఎల్లారం గ్రామానికి చెందినదని, యాదాద్రి భువనగిరి క్యాంపస్‌లో ఐదు రోజులు శిక్షణ తీసుకొని, డార్జిలింగ్‌లో పదిహను రోజుల శిక్షణ తీసుకుంటూ 31 మందిలో ముగ్గురు విద్యార్థినిలు నేషనల్ క్యాంపుకు సెలెక్ట్ అయ్యారని, వీరు మే నెలలో రాక్ క్లిమింగ్ ఈవెంట్ అధిరోహిస్తారని, మన ఐటీడీఏ తరపున ప్రవీణ, ఒకరు ఉట్నూరు ఐటీడీఏ తరపున, మహబూబాబాద్ తరపున ఒకరు సెలెక్ట్ అయ్యారని అన్నారు. విద్యార్థినిలను ఇటువంటి మహత్కారానికి సహకరించిన పీడీలకు అభినందిస్తూ, ఇంకా మరి కొంతమందిని ఇటువంటి సాహసాలకు ప్రోత్సాహం ఇస్తూ ఉండాలని అన్నారు. ఈ



సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌లకు, పీడీలకు విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్, ఇన్చార్జి ఆర్‌సీఓ గురుకులం డేవిడ్‌రాజ్, ప్రిన్సిపాల్ ఎం.శకుంతల, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, పిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## భక్తరామదాసు సొసైటీ అధ్యక్షుడుగా పాలడుగు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*



భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నూతన అధ్యక్షుడుగా పాలడుగు పూర్ణచంద్రప్రసాదు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సర్వసభ్య సమావేశం మాజీ అధ్యక్షుడు యలమద్ది లెనిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు మాట్లాడుతూ గత 2005 నుంచి భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తోందని ఆయన చెప్పారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నందు రెండు వందలకు పైగా సభ్యులు ఉన్నారని, వారి సహకారంతో రైతులకు, విద్యార్థులకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రతినిధులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కొత్త రమేష్, భవనగిరి యుగంధర్, పొన్నగాని శ్రీనివాసరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, నెల్లూరి వీరబాబు, మచ్చా రఘుపతిరావు, కనపర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నతి వ్యక్తి అంబేద్కర్



*నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నతి వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని చరిత్ర, రాజనీతిశాస్త్ర విభాగాలు, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు కళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఆర్.వెంకట్రాజం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఫీ, అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాస్, జానకిరామారావు, డాక్టర్ నాగేశ్వరరావు, మాధవి, కవిత, అనిత, కే.శ్రీనివాస్, కోటేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

## 12 రకాల సరుకులు ఇవ్వాలి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వార 12 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని పివోడబ్ల్యూ నాయకులు ఎస్‌కే.షకీల, పివైఎల్ నాయకులు బి. భార్గవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రాయితీలు కార్పోరేట్‌లకు కాదు, పేదలకు ఇవ్వాలని, ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని కోరుతూపివైఎల్,పివోడబ్ల్యూఆధ్వర్యంలోగురువారం పిఎస్సార్ సెంటర్ నందు వాల్‌పోస్టర్‌లను విడుదల చేసారు. రేషన్ దుకాణాల సర్వేను వారు నిర్వహించారు. ప్రభు త్వ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని, ధరఖాస్తు చేసుకున్న వారికి రేషన్‌కార్డులు మంజూర్ చేయాలని, గ్యాస్ సిలెండర్‌లను సగం సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలోసంఘం నాయకులు రామదాసు, రమేష్, వెంకట్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు రాకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):**




రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో, సమిష్టి కృషితో ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో సహకార శాఖ, డీఆర్‌డీఏ, వ్యవసాయ, జీసీసీ, మార్కెటింగ్, తూనికలు, కొలతలు, రవాణా, రైస్ మిల్లర్లతో ఐడీవోసీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సహకార శాఖ ద్వారా 99, జీసీసీ ద్వారా 32, డీఆర్‌డీఏ ద్వారా 3 మొత్తం 134 కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాంగింగ్ చేసిన 25 మిల్లులకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం వ్యవసాయఅ ధికారులు టోకెన్లు జారీ చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు వ్యవసాయ అధికారులు ధృవీకరణ పత్రం జారీ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు క్రమపద్ధతి పాటించేందుకు తేదీల వారీగా కొనుగోలు చేరసేందుకు టోకెన్లు జారీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. నాణ్యతపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చెక్‌పోస్టుల్లో పటిష్ట నిఘా కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. తూకపు పరికరాలను తూనికలు, కొలతల అధికారులు తనిఖీ చేయాలని, సీళ్ల సక్రమంగా ఉందీ లేనిది పరిశీలన చేయాలని అన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2060, క్వింటా ముతక రకానికి రూ. 2040 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించినట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసేందుకు వాహనాలు కొరత లేకుండా చూడాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎస్‌వో మల్లికార్జున్, డీఎం త్రినాధ్, డీసీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, జీసీసీ డీఎం విజయకుమార్, మార్కెటింగ్ ఏడీ ఆలీం, వ్యవవసాయ అధికారి అభిమన్యుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మీసేవా కేంద్ర్రాల నిర్వహణ తీరును పర్యవేక్షణ చేయాలి

**- తహాసీల్దార్లను ఆదేశించిన కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:**



మీ సేవా కేంద్రాల నిర్వహణ తీరును తహసీల్దార్లు పర్యవేక్షణ చేయాలని జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం నుంచి రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరుకు ప్రజల నుంచి నామమాత్రపు రుసుము మాత్రమే తీసుకోవాలని, అధనంగా తీసుకునే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆయన తహసీల్దార్లను ఆదేశించారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేయాలని ఆయన పేర్కొన్నారు. ధరణిలో పెండింగ్‌లో ఉన్న 94 కేసులకు తక్షణమే కౌంటర్లు దాఖలు చేయాలని అన్నారు. గోదావరి వరదల ప్రజలు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ఇరిగేషన్ అధికారులు కార్యాచరణ నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. గత ఏడాది ఎదురైనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను వరదల బారి నుంచి కాపాడుకునేందుకు వరద ప్రభావిత మండలాల్లో చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. చౌకదుకాణాల నిర్వహణ తీరును తనిఖీ చేయాలని, లోపాలు ఉంటే చర్యలు తీసుకోవాలని, వేలిముద్రలు పడకపోవడం వల్ల నిత్యావసర వస్తువులు తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న వారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. 507 ధరఖాస్తులు విచారణ పూర్తి అయిందని, 308 ధరఖాస్తులు విచారణ నిర్వహించాల్సి ఉందని, కల్యాణాలక్ష్మీ, షాదీముబారక్ ధరఖాస్తులను వెంటనే విచారణ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్‌రెడినడ, పీఆర్ ఈఈ సుధాకర్, గిరిజన సంక్షేమశాఖ ఈఈ తానాజీ, సర్వే ఏడీ కుసుమ కుమారి, డీఎస్‌వో మల్లికార్జున్, పౌర సరఫరాల డీఎం త్రినాధ్, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, ఏవో గన్యా, అన్ని మండలాల తహసీల్దర్లు పాల్గొన్నారు.



# మణుగూరులో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్13ః**

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించారు. ఆయన తొలుత పట్టణంలో రూ.50లక్షల వ్యయంతో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో సుమారు రూ 4.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వరరావు, డీఈ సత్య, అడపా అప్పారావు, యాదగిరి గౌడ్, వట్టం రాంబాబు, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, రమణ, బాబ్‌జానీ, సృజన్,తదితరులు పాల్గొన్నారు.



# ఆ గుంపు "అనుదీప్" గుంపుగా మారిన వేళ

**-దశాబ్దాల సమస్య నెరవేరడంతో జిల్లా కలెక్టర్ పేరును పెట్టుకున్న గుంపు ప్రజలు**

**-కలెక్టర్ ఆదేశాలతో రోడ్డు నిర్మించిన మండల అభివృద్ధి అధికారులు**

**-కలెక్టర్, మండల అభివృద్ధి అధికారికి కృతజ్ఞతలు తెలిపిన గుంపు ప్రజలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**








ఎన్నో దశాబ్ధాలుగా ఆ గుంపులో నివసిస్తున్న ప్రజలకు రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతూ తమ సమస్యను పరిష్కరించే నాధుడి కోసం వేచి చూసి తప్పని పరిస్థితుల్లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను ఆశ్రయించి తమ గుంపుకు రహదారిని నిర్మించాలని ఆ గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి చొరవ తీసుకుని ఆ గుంపుకు గురువారం రహదారి నిర్మించడంతో ఆ గుంపు ప్రజల ఆనందం అవధులు దాటాయి. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం మండల పరిధిలోని సుబ్బారావుపేట గ్రామపంచాయతీలో ఉన్న సుబ్బారావుపేటలోని మధ్య గుంపులో సుమారు 40 కుటుంబాలు నివసిస్తున్నాయి. గుంపు చుట్టూ పొలాలు ఉండడంతో వర్షాకాలం ఆ గుంపు ప్రజలు, విద్యార్ధులు, గర్భిణీలు, బాలింతలు, గుంపు నుండి బయటకు రావడానికి రహదారి సౌకర్యం లేక బురదలోనే గట్టు ఎక్కి దిగుతూ పడరాని పాట్లు పడుతూ ప్రధాన రహదారికి చేరుకునే దుస్థితి నెలకొని ఉంది. గత దశాబ్ధాలుగా ఆ గ్రామాన్ని పట్టి పీడిస్తున్న రహదారి సమస్యపై గ్రామస్తులంతా ఫిబ్రవరి 27వ తేదీన జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయానికి రహదారి సమస్యకు పరిష్కారం చూపాలని సిఫార్సు చేశారు. దీంతో దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి సుబ్బారావుపేటలో ఉన్న మధ్యగుంపును సందర్శించి ఆ గుంపు నుండి ప్రజలు బయటకు వచ్చే రహదారి కోసం అన్వేషించి సుబ్బారావుపేటకు చెందిన పాయం కన్నయ్య అనే రైతుకు చెందిన భూమిని, రహదారి కోసం ఇచ్చే విధంగా నచ్చ చెప్పారు. దీంతో ఆ రైతు సర్వే నెంబర్ 17/7, 9/1లో కొంత భూమిని రహదారి కోసం ఇచ్చేందుకు అంగీకరించాడు. దీంతో మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళి సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం ఎంపీపీ, జడ్పీటీసీ ఆధ్వర్యంలో రహదారిని నిర్మించారు. 8 అడుగుల వెడల్పు 200ల మీటర్‌ల పొడువుతో రహదారిని నిర్మించారు. దీంతో ఆ గ్రామస్తులకు ఆనందం వెల్లు విరిసి జిల్లా కలెక్టర్ తీసుకున్న చొరవకు కృతజ్ఞతగా మధ్య గుంపు పేరు బదులుగా "అనుదీప్" గుంపుగా పిలవాలని గ్రామస్తులంతా ఆమోదించి జిల్లా కలెక్టర్ పేరును ఆ గుంపుకు నామకరణం చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామపంచాయతీ నిధులు నుండి రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. సుమారు 60 సంవత్సరాల కళ నెరవేరడంతో ఆ గ్రామస్తులు జిల్లా కలెక్టర్, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ అధికారులను, సిబ్బందిని అభినందించారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పినపాక పొంగులేటి, పాయం వర్గం

**పినపాక ప్రభాతవార్త:**



బీ ఆ ర్ ఎ స్ పార్టీకి చెందిన పినపాక మండల మాజీ అధ్యక్షుడు ఉడుముల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌కు చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం బిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పాయం వెంకటేశ్వర్లు వర్గానికి చెందిన అభిమానులు, కార్యకర్తలు, తాజా మాజీ స్థానిక ప్రజాప్రతినిధులు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన అభిమాన ప్రజానాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పొంగులేటికి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక పోవడమేనని అన్నారు. ఇన్ని రోజులు తాము పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోయినప్పటికీ మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు వర్గాన్ని కావాలని తాజా ప్రజాప్రతినిధులు దూరం పెడుతూ వచ్చారని అయినప్పటికీ తాము ఓర్పుతో ఉంటూతమ నాయకుడి కోసం పార్టీలో కొనసాగడం జరిగిందని, పార్టీ నుంచి సస్పెండ్ చేయడం ఆశ్చర్యం లేదు అని తెలిపారు. రాబోయే రోజుల్లో తమ నాయకులైన మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడుగుజాడల్లో నడుస్తామని ప్రకటించారు. తమ నాయకుడైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కొంత మంది విమర్శిస్తున్నారని, ఆయనను విమర్శించే స్థాయి ఇక్కడ ఎవరికి లేదని పొంగులేటి శ్రీన్న గురించి ఎవరైనా విమర్శిస్తే సహించేదిలాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధక్షులు, ఉపాధ్యక్షులు ఉడుముల లక్ష్మారెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, పొట్లపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ కస్తూరి లింగయ్య, వార్డు సభ్యులు బడే కిషోర్, బడే అనిల్, మరికొంత మంది తాజా మాజీ ప్రజాప్రతనిధులు, సీనియర్ నాయకులు, కొమరం రాములు, పోలేబోయిన రామనాధం, పడిగ వెంకంటేశ్వర్లు, గోగ్గల సమ్మయ్య, తోలం అర్జున్, బూర రవి, బెడద నరేందర్ తదితరులు పాల్గొన్నారు.